# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

26.2.2026 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 223 | పేజీలు : 10 Pages : 10 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.




9119949944

7897222788 - 7897222789


## స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

- కడియం, దానంపై తుది విచారణ
- 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం

తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తెల్చబోతున్నారు. 3





02

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు

## కుమ్మెర పసిపాప మృతి మానవత్వానికే మచ్చ

దోషులను కఠినంగా శిక్షించాలి బాధిత కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి కేటీఆర్ డిమాండ్ 3



మీడియా అకాడమీ ఛైర్మన్‌గా

## పదవీ పొడిగింపు



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి పదవీకాలం మరో రెండేళ్లు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ 24తో ఆయన పదవీకాలం ముగిసింది. దీంతో కొత్తవారిని నియమిస్తారని అంతా అనుకున్నారు. కానీ ప్రభుత్వం తిరిగి శ్రీనివాసరెడ్డికే అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో మరో రెండేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. తన పదవీకాలం పొడిగించినందుకు ఆయన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.



## సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి 2014లోనే నిర్ణయం

హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు 2

## మెడికల్ కాలేజీల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

2



## యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

ప్రేమికుడి తిరస్కరణతోనే సూసైడ్

.. వివరాలు 2లో



## అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు

విదేశాల్లో ఉండడంతో పంజాగుట్ట పోలీసుల వెల్లడి

.. వివరాలు 2లో




# రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

తొలి దశలో 60 తహసీల్దార్, 5 ఆర్డీవో కార్యాలయాలు

### ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 :** రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార అండ్ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రెండవ విడతలో శిధిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు.

మిగతా 2 లో



## ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి




బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష 2

## 'న్యాయవ్యవస్థలో అవినీతి'పై పాఠ్యాంశమా?

అవమానిస్తామంటే చూస్తూ ఊరుకోం

- 8వ తరగతి పుస్తకంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి
- వెంటనే తొలగిస్తామని ప్రకటించిన కేంద్రం



8వ తరగతి పుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి' అనే పాఠ్యాంశం చేర్చడంపై దేశ సర్వోన్నత న్యాయ స్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదేం పద్ధతి అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒక సంస్థను అవమానిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. 4

## ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు అండ

ఇజ్రాయిల్ పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

4





# యూట్యూబర్ కోమలి సూసైడ్

**ప్రేమికుడి తిరస్కరణతోనే ఆత్మహత్య**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** రాయదుర్గం పరిధిలో ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మణికొండ చిత్రపురి కాలనీలో తన మామ ఇంట్లో ఉంటోంది. మల్లారెడ్డి యూనివర్సిటీలో డిగ్రీ చదువుతు.. పార్ట్ టైమ్‌లో యూట్యూబ్ వీడియోలు చేస్తుంది. అయితే.. కోమలి అఖిల్ రెడ్డి అనే యువకుడిని ప్రేమించింది. పలు కారణాల వల్ల వీరిద్దరూ విడిపోయారు. ప్రస్తుతం అఖిల్ అండ్ ఫ్యామిలీ పరారీలో ఉంది. కోమలి ఆత్మహత్యకి ఒకరోజు ముందు కోమలి ఫ్లాట్‌కు అఖిల్ వెళ్లి ఆ యువతితో మాట్లాడాడు. తనను ప్రేమించి.. మరో అమ్మాయితో ప్రేమలో ఉండటాన్ని కోమలి జీర్ణించుకోలేక పోయింది.. ఇద్దరు అమ్మాయిలతో ప్రేమాయణం నడిపించాడు అఖిల్.. ఆత్మహత్యకి ముందు అఖిల్‌కి కోమలి మెసేజ్ చేసింది. ఈ విషయాన్ని తన అక్కకు చెప్పాడు అఖిల్.. అఖిల్ అక్క కోమలి ఫ్లాట్‌కి వెళ్ళి డోర్ కొట్టింది. ఎంతసేపటికీ తీయకపోవడంతో తిరిగి వెళ్లిపోయింది కానీ.. పోలీసులకు సమాచారం ఇవ్వలేదు. ఇదిలా ఉండగా.. కోమలికి ఫ్లాట్‌లో సూసైడ్ లెటర్ లభ్యమైంది. దీన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'నేను ముందుకు సాగడానికి భయపడుతున్నాను.. ఎందుకంటే అతను తిరిగి వస్తే? వదిలేయాలి అని నాకు తెలుసు. అతను నా వాడు కాదు అని తెలుసు.. అతను నాతో ఉండడానికి కూడా ప్రయత్నించడం లేదు అని తెలుసు.. కానీ నా లోపల చిన్న భాగం ఇంకా ఎదురు చూస్తోంది.. ఇంకా ఆశిస్తోంది.. ఒక రోజు అతను నన్నే ఎంచుకుంటాడని నా మనసు ఊహిస్తోంది. అందుకే ముందుకు సాగడం అసాధ్యంగా అనిపిస్తోంది.. ఎందుకంటే నేను చివరికి వెనక్కి తిరిగి నడిచి వెళ్లిన క్షణంలో.. అతను తిరిగి వచ్చి నన్ను వెతికితే..' అని సూసైడ్ లెటర్‌లో రాసుకొచ్చింది.

# మెడికల్ కాలేజీల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ చేయనున్నారు. ఈ మేరకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు..అభ్యర్థుల వివరాలు విడుదల చేసింది. ఈ నెల 28వ తేదీ వరకూ అభ్యంతరాల స్వీకరణకు గడువు విధించారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం మెరిట్ లిస్ట్ విడుదల చేయనున్న బోర్డు. మార్చి చివరి నాటికి ఉద్యోగాల్లో చేరనున్న కొత్త అసిస్టెంట్ ప్రొఫెసర్లు అని పేర్కొంది.

# అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు

**విదేశాల్లో ఉండడంతో పంజాగుట్ట పోలీసుల వెల్లడి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** యూట్యూబర్ అన్వేష్ పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఆయన విడుదల చేసిన ఒక వీడియోలో అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన ఆ వ్యాఖ్యలు సమాజంలో వివాదాస్పదంగా మారడంతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పంజాగుట్ట పోలీస్ అధికారులు, అన్వేష్ చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉండడంతో దేశంలోకి ప్రవేశించిన వెంటనే అదుపులోకి తీసుకునేలా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల అన్వేష్ తన సోషల్ మీడియా ద్వారా వీడియో విడుదల చేసి.. తనకు రెండు ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు, రెండు యూట్యూబ్ ఛానల్స్ ఉన్నాయని వెల్లడించారు. ఇందులో ఆయన ప్రధాన అకౌంట్‌ను ఇంస్టాగ్రామ్ బ్లాక్ చేసినట్లు తెలిసింది. దీనిపై కూడా పోలీసులు దృష్టి సారించారు. ఈ కేసు దర్యాప్తు భాగంగా, అన్వేష్‌కు సంబంధించిన అకౌంట్ల వివరాలు, వీడియోల సమాచారం అందించాలని యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ సంస్థలకు పోలీసులు అధికారికంగా లేఖ రాయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో చట్టవిరుద్ధ కంటెంట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన పరిణామాలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధి 2014లోనే నిర్ణయం

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్,ఫిబ్రవరి25:** హైదరాబాద్ లోని మాదాపూర్ లో ఉన్న సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు . సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధి 2014లోనే నిర్ణయించబడిందని స్పష్టం చేశారు. ఒకసారి ఫిక్స్ చేసిన ఎఫ్‌టీఎల్ పరిమితుల్లో మార్పులు, చేర్పులు ఉండవని వెల్లడించారు రంగనాథ్.ఎఫ్‌టీఎల్ హద్దులను 5 ఎకరాలు మినహాయించి మార్చుతున్నారన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణలు నిరాధారమని ఖండించారు. హైకోర్టు ఆదేశాల మేరకే సున్నంచేరువు ఎఫ్టీఎల్ పరిధిలో పనులు జరుగుతున్నాయని అన్నారు. సున్నం చెరువు దగ్గర గతంలో వేసిన ఫెన్సింగ్‌లో ప్రభుత్వ భూమి కలిసివున్నా, అది ఎఫ్‌టీఎల్‌కు వర్తించదని అన్నారు రంగనాథ్. చెరువు చెంత ప్రభుత్వ భూమి ఉంటే స్వాధీనం చేసుకుని పార్కులు, ప్లే ఏరియాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.మాదాపూర్‌లోని తమ్మిడికుంట సహా మొదటి విడతలో చేపట్టిన 6 చెరువుల దగ్గర ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు రంగనాథ్. గతంలో హైడ్రా చర్యలకు సహకరించిన ఎమ్మెల్యే అకస్మాత్తుగా విమర్శలకు దిగడం ఆశ్చర్యకరమని అన్నారు.కూకట్‌పల్లి జోన్‌లో భూముల విలువ ఎక్కువగా ఉండటం వల్లే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. హైడ్రాకు వచ్చిన మొత్తం ఫిర్యాదుల్లో సుమారు 40శాతం కూకట్‌పల్లి జోన్ నుంచే వచ్చాయని వెల్లడించారు.చెరువులు, నాలాలు, పార్కులు, ప్రజావసర స్థలాలు, ప్రభుత్వ భూములను కాపాడటం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి పక్షాన కాకుండా ప్రజలందరికీ ఉపయోగపడేలా హైడ్రా చర్యలు ఉంటాయని..ఇప్పటివరకు 1,240 చోట్ల ఆక్రమణలు తొలగించి 1,310 ఎకరాల ప్రభుత్వ భూమి రక్షించామని అన్నారు.

# రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు."ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి" అన్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధతలేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికివదిలేశారని విమర్శించారు. స్టాంప్స్ అండ్‌రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి



జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

# తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ఈజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది.



మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

## 17 నిముషాలు ఆలస్యం

**రాజన్నసిరిసిల్ల:** ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి-బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరాగాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది. కానీ అప్పటికే 9.05 గంటలు దాటిపోవడంతో అధికారులు శరణ్యను ఎగ్జామ్ సెంటర్2లోనికి అనుమతించలేదు. దీనిపై శరణ్య కాలేజీ సిబ్బందిని, ఉన్నతాధికారులను సంప్రదించింది. ఈ క్రమంలో తహశీల్దార్ సుజాత ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో శరణ్య 17 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్ వద్దకు వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. తమ భవిష్యత్‌కు సంబంధించిన పరీక్షలు రాసేటప్పుడు కచ్చితంగా సమయ-పాలన పాటించాలని తహశీల్దార్ సూచించారు.

# స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

**కడియం, దానంపై తుది విచారణ**

**27,28 తేదీల్లో విచారణకు సిద్ధం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను



వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

# ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

- పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలి
- కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు
- బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండని మంత్రి సూచించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాలన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని, అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి చేయాలన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఆర్థిక స్వావలంబన లభించే పథకాలను రూపొందించి అమలుచేద్దాం అని అన్నారు. తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్ధేశర చేశారు. . కొత్త ఆలోచనలతోనే పశు సంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బ్జడెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలను డిజైన్ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతావో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరుగాలని మంత్రి శ్రీహరి అన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రి వాకిటి స్పష్టం చేశారు.పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బ్జడెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకావాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి శ్రీహరి అన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దానివల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవొచ్చని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశువులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బ్జడెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు మంత్రి వివరించారు. గతంలో లాగా కాకుండా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఈంఅ, డైరెక్టర్ గోపీ, డెయిరీ డెవలంప్‌మెంట్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, పివి నర్సింహరావు వెటర్నరీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా.జ్ఞానప్రకాశ్, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ



- దోషులకు కఠిన శిక్షలు విధించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 25:** నాగర్‌కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా జరిగిన ఘోర ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దోషులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించిన కేటీఆర్, వారి ఆందోళన శిబిరానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "దేవుడి దర్శనం అడిగినందుకు పసిపాప ప్రాణాలు తీసిన ఘటన మానవత్వానికే మచ్చ" అని మండిపడ్డారు. రెండు నెలల పసిగుడ్డును కాలితో తన్నడం వల్లే ప్రాణాలు కోల్పోయిందని పేర్కొంటూ, దీనికి బాధ్యులైన వారిపై వెంటనే హత్యానేరం నమోదు చేయాలని డిమాండ్ చేశారు. "యూనిఫామ్‌కు విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నాలు చేయకూడదు. కులం, మతం అనే భేదం లేకుండా బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి కనీసం కోటి రూపాయల నష్టపరిహారం ప్రకటించాలి," అని ఆయన కోరారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపవద్దని బాధిత కుటుంబానికి భరోసా ఇస్తూ, అవసరమైతే శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.

### జీనుగురాలలో 200 చెట్ల నరికివేతపై ఆగ్రహం

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలో 200 చెట్లు నరికివేత ఘటనపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులే ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. పల్లెల్లో పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన పల్లె ప్రకృతి వనాలపై పగబట్టడం దుర్మార్గమని విమర్శించారు. పదేళ్లపాటు అభివృద్ధి చెందిన గ్రామాలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. "చెక్‌డ్యామ్‌లను పేల్చివేస్తున్నారు, చెరువులను చెరబెడుతున్నారు, వ్యవసాయాన్ని కుప్పకూలుస్తున్నారు. ఇప్పుడు నీడనిచ్చే చెట్లను కూడా నరికేస్తున్నారు," అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "పల్లె కన్నీరు పెడుతుందో అనే పరిస్థితి మళ్లీ రావొద్దు. తెలంగాణ గ్రామాలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉంది," అని ఆయన హెచ్చరించారు.

# సీఐడీ నుంచి సైబరాబాద్‌కు రెండు జాగిలాలు

- 18కి చేరిన జాగిలాల సంఖ్య



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణ రాష్ట్ర సీఐడీ నుంచి రెండు పోలీస్ కేనైన్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేసినట్లు సిఎస్‌డబ్ల్యూ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ హనుమంతరావు తెలిపారు. ఈ రెండు కేనైన్‌లతో కలిపి ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల మొత్తం సంఖ్య 18కి చేరిందన్నారు. వీటిలో పేలుడు పదార్థాల గుర్తింపుకు 12, మాదకద్రవ్యాల గుర్తింపుకు 2, ట్రాకర్ జాగిలాలు 4 ఉన్నాయని చెప్పారు. సిఐడి నుంచి రిపోర్ట్ చేసిన కేనైన్‌లలో 'రానా' (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), 'రాడో' (లాబ్రడార్, 10 ఏళ్లు) ఉన్నాయని వెల్లడించారు. నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు, ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ఈ కేనైన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఏడీసీపీ తెలిపారు. బీడీ టీం ఆర్ఐ నాగరాజు సారథ్యంలో, ఆర్ఎస్ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని పేర్కొన్నారు. పోలీస్ కేనైన్‌లను విధుల ప్రకారం విభజించారని తెలిపారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు, ప్రజా ప్రతినిధుల సమావేశాలు, యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడుతున్నాయని వివరించారు. ట్రాకర్ కేనైన్‌లు నిందితులను గుర్తించడం, మిస్సింగ్ వ్యక్తులు లేదా వస్తువులను వెతకడం, సాక్ష్యాలు కనుగొనడంలో దర్యాప్తుకు సహాయపడుతున్నాయన్నారు. నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి, కొకైన్, మెతాంఫెటమైన్, ఓపియం, ఎండీఎంఏ, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలను గుర్తించడంలో కీలకంగా పనిచేస్తున్నాయన్నారు. సైబరాబాద్ పోలీస్ కే9 స్క్వాడ్ విభాగం జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతోందని తెలిపారు. నార్కోటిక్ కేటగిరీకి చెందిన కేనైన్ 'తేజ' 2024-25లో రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం సాధించడంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా కాంస్య పతకం గెలుచుకుందన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేటగిరీకి చెందిన కేనైన్ 'రీనా' తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో హైదరాబాద్‌లో, అలాగే 2025లో వరంగల్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలు సాధించిందని పేర్కొన్నారు. బ్రీడ్‌ల వారీగా లాబ్రడార్ బ్రీడ్‌కు చెందిన కేనైన్‌లు ఎక్కువగా ఉండగా, డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌ల కేనైన్‌లు కూడా సేవలందిస్తున్నాయి. లాబ్రడార్ బ్రీడ్ కెనడా మూలాలు కలిగి బ్రిటన్‌లో అభివృద్ధి చెందినదిగా, డోబర్‌మాన్ జర్మనీకి చెందినదిగా, బెల్జియన్ మాలినోయిస్ బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్ అని తెలిపారు.

# యూరియా కోసం సిపిఎం ధర్నా

**నల్లగొండ, ఫిబ్రవరి 25 :** రాష్ట్రంలో రైతుల యూరియా కష్టాలు తప్పడం లేదు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలకు కాంగ్రెస్ పాలనలో యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. వానకాలం, యాసంగిలోనూ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఒక్క బస్తా యూరియా కోసం ఉదయం నుంచి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రభుత్వం కొత్తగా యాప్ తీసుకొచ్చి ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని సూచించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా నల్లగొండలో యూరియా సమస్యలు తీర్చాలని సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పానగల్లు పీఏసీఎస్ గోదాం దగ్గర స్మార్ట్ ఫోన్ పట్టుకుని బుకింగ్ కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# ఎప్‌సెట్ అభ్యర్థులకు టీ-శాట్ 'స్పెషల్ లైవ్'

**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** మే నెలలో జరగనున్న తెలంగాణ ఎప్‌సెట్ (జూరాజజు-2026) పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు టీ-శాట్ నెట్‌వర్క్ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం ఉదయం 11 గంటలకు టీ-శాట్ 'నిపుణ' ఛానల్‌లో ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారం నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో ఎప్‌సెట్ కన్వీనర్ కె. విజయ్ కుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇస్తూ, మెరుగైన ర్యాంకు సాధనకు సూచనలు చేస్తారు. విద్యార్థులు 040-23556037 లేదా టోల్ ఫ్రీ 1800 425 4038 నంబర్లకు కాల్ చేసి మాట్లాడవచ్చు. ఇదే సమయంలో టీ-శాట్ 'విద్య' ఛానల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'చైల్డ్ సేఫ్టీ'పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రసారం కానుంది.

# లిటిల్ బేగంపేటలో 'హైడ్రా' యాక్షన్

- కాలనీ రోడ్డుపై ఆక్రమణల తొలగింపు
- ప్రకాశ్‌నగర్ వాసుల పోరాటం ఫలించింది.. అధికారుల భారీ ఆపరేషన్
- వో ఎంఎస్191 ప్రకారం రంగంలోకి దిగిన కూల్చివేత బృందాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 :** నగరంలోని ప్రకాశ్‌నగర్ పరిధిలో ఉన్న లిటిల్ బేగంపేట కాలనీలో బుధవారం ఉదయం హైడ్రా, జీహెచ్‌ఎంసీ యంత్రాంగం భారీ కూల్చివేత చేపట్టింది. కాలనీ వాసుల రాకపోకలకు అడ్డుగా ఉన్న అక్రమ కట్టడాలను అధికారులు నేలమట్టం చేశారు. లిటిల్ బేగంపేట కాలనీ ఉత్తర దిశలో ఉన్న రోడ్డును కొందరు వ్యక్తులు ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా రూఫ్ షెడ్‌లను నిర్మించారు. దీనివల్ల కాలనీ వాసులకు వాహనాల రాకపోకలు సాగించడం కష్టతరంగా మారింది. ఈ ఆక్రమణలపై ప్రకాశ్‌నగర్ కమ్యూనిటీ వాసులు ఏమాత్రం వెనకడుగు వేయకుండా నిరంతరం పోరాటం చేశారు. జీహెచ్‌ఎంసీ మరియు హైడ్రా అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేస్తూ, క్షేత్రస్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చారు. కాలనీ వాసుల విన్నపాలను పరిశీలించిన జీహెచ్‌ఎంసీ అధికారులు మొదట అక్రమ కట్టడాలపై 'స్టేటస్ కో' (యథాతథ స్థితి) ఆదేశాలు ఇచ్చారు. విచారణ అనంతరం ఇవి అక్రమమని తేలడంతో, 15 రోజుల్లోగా తొలగించాలని డిమాలిషన్ ఆర్డర్ జారీ చేశారు. ముఖ్యంగా, అక్రమ కట్టడాల తొలగింపులో సహాయం కోసం జీవో ఎంఎస్ 191 ప్రకారం హైడ్రా యంత్రాంగానికి లేఖ రాశారు. డిమాలిషన్ ఆర్డర్ గడువు ముగియడంతో, బుధవారం ఉదయం 11:10 గంటలకు హైడ్రా మరియు జీహెచ్‌ఎంసీ సిబ్బంది భారీ యంత్రాలతో రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తమ సుదీర్ఘ పోరాటం ఫలించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలు తొలగించిన వెంటనే రోడ్డును పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని వారు అధికారులను కోరుతున్నారు.





# రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

### బాన్సువాడలో శృతిమించిన ఎంఐఎం ఆగడాలు

### కామారెడ్డి, నిజామాబాద్ ఘటనలపై డీజీపీకి బీజేపీ ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. కామారెడ్డి ఘటనలో కాంగ్రెస్ గూండాగిరి బయటపడిందన్నారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని రామచంద్రరావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు. చాంద్రాయణ గుట్ట, ముత్యాలమ్మ గుడి, సికింద్రాబాద్‌లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం శాఖ ఉందని.. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసులు అరెస్ట్ చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

## రేవంత్‌తో అడోబ్ సిఇవో భేటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 25:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.





# యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### రామావతారంలో హనుమంత వాహన సేవలో నారసింహుడు

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 25:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవపై యాదగిరి శ్రీలక్ష్మి నరసింహస్వామి వారు ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. నయన మనోహరంగా స్వామివారు అలంకార సేవపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని ఈ సందర్భంగా అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రలు, వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ పై ఊరేగారు. రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్తర మాడవీధుల్లో ప్రత్యేకమైన కల్యాణ వేదికను సిద్ధం చేశారు. వీవీఐపీ, వీఐపీ, ఇతర భక్తులు స్వామి వారి కల్యాణాన్ని వీక్షించే విధంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. కొండపైన పలు ప్రాంతాల్లో ఎల్ ఈ డీ స్క్రీన్లను ఉంచారు. ఈ సేవలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ భవానీ శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




## సంపాదకీయం

# ముగింపు లేని యుద్ధం

### ఐదో ఏట రష్యా-ఉక్రెయిన్ రావణ కాష్టం!


**ప్రపంచంలో ఏ యుద్ధాలను తీసుకున్నా నష్టపోతున్నది ప్రజలే. ఆయా దేశాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ప్రపంచ దేశాలను నష్టాల కుంపట్లో పడేస్తున్నాయి. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం మొదలై నాలుగేళ్లు దాటింది. ఎందుకు యుద్ధం మొదలు పెట్టారో తెలియడం లేదు. అలాగని ముగింపు కూడా పలకడం లేదు. ఈ రావణ కాష్టం ఇప్పట్లో చల్లారేలా లేదు. అగ్రరాజ్యం తలచుకుంటే అంతే సంగతులని రష్యా నిరూపిస్తే... అమెరికా దానిని నిజం చేసింది. రష్యా బాటలోనే అమెరికా కూడా అడపాదడపా దాడులతో ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకోవాలని చూస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక భౌతిక దాడులతో పాటు, ఆర్థిక దాడులతో ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్నారు**

ఇకపోతే ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ చేష్టల కారణంగా రష్యాతో కయ్యానికి దిగారు. పుతిన్, ఎలన్‌స్కీ ఇద్దరూ బాగానే ఉన్నారు. కానీ ఇరు దేశాల ప్రజలు తీరని సంక్షోభంలో కూరుకు పోయాయరు. వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఫిబ్రవరి 24వ తేదీతో ఉక్రెయిన్ యుద్ధం ఐదెయేట ప్రవేశించింది. దీనికి బాధ్యులైన నాటో కూటమి దేశాలు ఎలా, ఎప్పుడు ముగింపు పలుకుతాయో తెలియటం లేదు. నిజానికి ట్రంప్ కూడా ముగింపు చేసే సాహసం జరగడం లేదు. యుద్ధాలకు నేను ముగింపు పలుకుతున్నానని బీరాలు పలికిన ట్రంప్ ఈ యుద్ధాన్ని కూడా ఆపుతానని చెప్పినా, ఆ పని చేయలేక పోయారు. ఉక్రెయిన్ తాజా సంక్షోభానికి నాలుగేళ్లు నిండినప్పటికీ నిజానికి 2014 నుంచి ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ఖండంలో దీర్ఘకాలం సాగిన పోరుగా ఇప్పటికే చరిత్రలో ఉక్రెయిన్ సంక్షోభం నమోదైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. ఏ దేశం కూడా ఎదుర్కోని తీవ్రమైన ఆంక్షలను రష్యా మీద నాటో కూటమి దేశాలు అమలు చేస్తున్నాయి. రష్యాతో వాణిజ్య లావాదేవీలు నిర్వహించే భారత్ తదితర దేశాల మీద కూడా అపరాధ పన్నుల విధింపు, ఇతర చర్యలు తీసుకుంటామని అమెరికా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనకుండా చేసిన ట్రంప్ ఎలా పెత్తనం సాగిస్తున్నాడో గమనించవచ్చు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ పోరులో రెండు దేశాలకు జరిగిన నష్టాల గురించి పరస్పరం అతిశయోక్తులు తప్ప నిజానిజాలు వెల్లడి కావటం లేదు. రెండు వైపులా 20 లక్షల మంది సైనికులు గాయపడటం లేదా మరణించి ఉంటారన్నది ఒక అంచనా. పన్నెండున్నర లక్షల మంది రష్యన్లు మరణించి నట్లు ఉక్రెయిన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సిఎస్ఐఎస్ అనే సంస్థ 3.25 లక్షల మంది మరణించటంతో సహా పన్నెండు లక్షల మంది రష్యా వైపు బాధితులు ఉన్నట్లు చెబుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏ పోరులోనూ ఇంత నష్టం జరగలేదు. తమకు వ్యతిరేకంగా నాటో విస్తరణ పేరుతో ఉక్రెయిన్‌కు సభ్యత్వ మిచ్చి తమ ముంగిటకు అణ్వాయుధాలను మోహరించాలన్న అమెరికా ఎత్తుగడలను వమ్ము చేస్తూ గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియా ద్వీపాన్ని రష్యా ఆ ఏడాది విలీనం చేసుకుంది. ఉక్రెయిన్ పాలకులు అప్పటి నుంచి రష్యన్లు మెజారిటీగా ఉన్న తమ డాన్‌బాస్ ప్రాంతంపై దాడులకు మిలిటరీని దించారు. దానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తలెత్తిన తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇచ్చింది. సైనిక చర్య ప్రారంభించి నప్పటి నుంచి నాలుగేళ్ల కాలంలో 26 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలకు చొచ్చుకుపోతున్నది. ఈ నాలుగేళ్ల యుద్ధ పర్యవసానాలను పరిశీలిస్తే ఇది అంత తేలికగా ముగిసేలా లేదు. పుతిన్ కూడా వదిలేలా లేరు. ఇప్పుడున్న యథాతథ స్థితిలో పోరు ముగించటానికి తాము సిద్ధమేనని, అయితే డాన్‌బాస్ తూర్పు ప్రాంతంలో తమ మిలిటరీ అక్కడే ఉండాలని జెలెన్‌స్కీ పట్టుబడుతున్నాడు. ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని, దాని మిలిటరీ బలం, ఆయుధాలను పరిమితం చేయాలని, మరేదేశ మిలిటరీ ఏ రూపంలోనూ ఉక్రెయిన్ గడ్డ మీద ఉండకూడదని పుతిన్ పునరుద్ఘాటిస్తున్నాడు. అయితే అమెరికా ప్రభావంలో ఉన్న జెలెన్‌స్కీ మాత్రం పాత సోవియట్ బంధాన్ని మరచి వ్యవహరించడమే యుద్ధానికి హేతువుగా గుర్తించాలి. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా, మిలిటరీ రవాణాకు కీలకమైన రైల్వేలు, రోడ్లు ఈ ప్రాంతంలోనే ఉన్నందున వాటిని వదులుకొనేందుకు పుతిన్ సిద్ధంగా లేడు. ఇకపోతే దాడుల కారణంగా ఉక్రెయిన్ జనాభా 4.2 కోట్ల మందిలో నాలుగో వంతు మంది ఇతర దేశాలకు తరలిపోయినట్లు చెబుతున్నారు. రష్యా ఆధీనంలోని ప్రాంతాలలో 50 లక్షల మంది నివశిస్తున్నారు. క్రిమియాతో సహా 26 శాతం భూ భాగాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. అయితే జెలెన్‌స్కీ దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను తీసి వేస్తే ఆ మొత్తం 20 శాతానికి తగ్గినట్లు మరొక అంచనా. గత మూడు సంవత్సరాల్లో పెద్దగా రష్యన్లు ముందుకు పోలేదని మరి కొందరు చెబుతున్నారు. రష్యా సైనిక చర్య ప్రారంభం నుంచి నాలుగేళ్లలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయింది. రష్యా ప్రధాన కేంద్రీకరణ మౌలిక సదుపాయాలను నాశనం చేయటం, ఆర్థిక మూలాలను దెబ్బ తీయటంపైనే కొనసాగుతున్నది. విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా ఫ్యాక్టరీలను నడిపేందుకు డీజిల్ జనరేటర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి. మిలిటరీ చర్య ప్రారంభించిన తొలి రోజుల్లో పుతిన్ యంత్రాంగం వేసిన అంచనాలు దెబ్బతిన్నాయి. నాటో కూటమి దేశాలు ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, ఆర్థిక సాయంతో పాటు రష్యన్ మిలిటరీ కదలికల గురించి కీలకమైన సమాచారాన్ని అందించటంతో తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. దాంతో వ్యూహం మార్చు కోవాల్సి వచ్చింది. కొన్ని వారాల్లో కీవ్ పతనం అవుతుందన మాస్కో అంచనాలు తప్పాయి. రష్యా కోరిన విధంగా కొంత ప్రాంతాన్ని కోల్పోయి ఒప్పందం చేసుకుంటే సరే లేకపోతే ఉక్రెయిన్ గెలిచే అవకాశాలు లేవని డోనాల్డ్ ట్రంప్ గతేడాది నవంబరులో బహిరంగంగానే చెప్పాడు. గతేడాది ఇరాన్ మీద దాడులు, మరోసారి హెచ్చరికలు, వెనిజులా అధ్యక్షుడిని అపహరించిన డోనాల్డ్ ట్రంప్ రష్యా మీద చర్యకు ఎందుకు వెనకాడుతున్నట్లు అని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. రష్యా మీద ఎన్ని ఆంక్షలు విధించినప్పటికీ అవి పనిచేయటం లేదని ట్రంప్‌కు అర్ధమైంది. మొత్తానికి ఈ రావణ కాష్టం చల్లారేలా లేదు. ఇరు దేశాలు కూర్చుంటేనే సయోధ్య కుదరగలదు. అమెరికాలాంటి దేశాలు, నాటో జోక్యం వల్లనే ఇది మరింత ముదిరిందన్న సుస్పష్టం.

# 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి'

- పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు
- వెంటనే తొలగిస్తామని ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశం లోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల న్యాయవ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది. విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.


"Justice delayed is justice denied"

On account of multiple reasons, such as a lack of an adequate number of judges, complicated legal procedures, and poor infrastructure, the judicial system in our country has a massive backlog. Look at the data from the National Judicial Data Grid given below (as of March 2025):

| Number of pending cases (approximate): | |
|---|---|
| Supreme Court | 81,000 |
| High Courts | 62,40,000 |
| District and other Subordinate Courts | 4,70,00,000 |

Note: These numbers need not be memorised.

While the number of pending cases shows part of the problem, the real issue is the long time it takes to resolve a case in court. In the High Courts, for example, nearly three-fourths of pending cases have been unresolved for over a year, and half of them have been pending for more than three years. Some cases have even remained unresolved for more than 50 years!

It is important that the people feel that their case has been heard by the court and that justice has been delivered in a timely manner. When cases are not resolved within a reasonable time, those who approach the court often feel that justice has been denied.

# అమెరికా స్వర్ణయుగ దిశగా

- స్టేట్ ఆఫ్ ది యూనియన్‌లో ట్రంప్ సుదీర్ఘ ప్రసంగం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికా గతం కంటే మరింత దృఢంగా, సుసంపన్నంగా మారిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. దేశాన్ని మరింత శక్తివంతంగా నిర్మించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. క్యాపిటల్ హిల్‌లో జరిగిన స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ఆయన సుమారు గంటా 50 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. తన పాలనా ప్రయాణం అమెరికా చరిత్రలో యుగాలకు మలుపు తిప్పేదిగా నిలుస్తుందని ట్రంప్ అభివర్ణించారు. దేశ ఆర్థిక వ్యవస్థ గతం కంటే వేగంగా పుంజుకుందని, జాతీయ పునరుజ్జీవానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు జవాబుదారీతనం కలిగిన ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నామని, పౌరుల సంక్షేమానికే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గ్యాస్ ధరలు తగ్గించామని, మూడు నెలల్లో ఆర్థిక వ్యవస్థ పుంజుకుందని వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన "డ్రిల్, బేబీ, డ్రిల్" హామీని గుర్తుచేస్తూ దేశీయ చమురు ఉత్పత్తిని పెంచామని చెప్పారు. గత



తొమ్మిది నెలల్లో అక్రమ వలసలు గణనీయంగా తగ్గాయని ట్రంప్ పేర్కొన్నారు. సరిహద్దు భద్రతను బలోపేతం చేశామని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకున్నామని తెలిపారు. 2028 ఒలింపిక్స్‌కు అమెరికా వేదిక కానుందని ప్రకటించారు. అలాగే దేశ అత్యున్నత పౌర పురస్కారం–ప్రెసిడెన్షియల్‌మెడల్‌ఆఫ్‌ఫ్రీడంను ఒలింపిక్ విజేత కానర్ హెల్లెబ్యూక్‌కు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఇరాన్ అణు కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉన్నామని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణ్వాయుధ అభివృద్ధిని విరమించుకోవాలని కోరారు. అమెరికా, యూరప్‌కు ముప్పుగా మారే క్షిపణి సామర్థ్యాన్ని ఇరాన్ పెంచుతోందని ఆరోపించారు. సమస్యను దౌత్య మార్గంలో పరిష్కరించాలని ఆశిస్తున్నప్పటికీ, అవసరమైతే కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఉభయ సభలను ఉద్దేశించి సుమారు గంటా 50 నిమిషాల పాటు మాట్లాడిన ట్రంప్ ప్రసంగం, గత రికార్డులను అధిగమించిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతంలో బిల్ క్లింటన్ 90 నిమిషాల ప్రసంగం చేసిన విషయం తెలిసిందే. మొత్తానికి, ఆర్థిక ఎజెండా, జాతీయ భద్రత, ప్రపంచ ప్రభావం.. ఈ మూడు అంశాలపై ట్రంప్ ప్రసంగం కేంద్రీకృతమైంది. అమెరికాను మరింత దృఢంగా నిర్మించాలనే సంకల్పాన్ని ఆయన మరోసారి పునరుద్ఘాటించారు.

# ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు అండ

### ఇజ్రాయిల్ పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్ వెళ్లిన సంగతి తెలిసిందే. పర్యటనలో భాగంగా బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధాని తానేనని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'భారత్, ఇజ్రాయెల్.. ప్రాచీన నాగరికత కలిగిన దేశాలు. ఇజ్రాయెల్‌తో 140 కోట్ల భారతీయుల స్నేహం, గౌరవం, భాగస్వామ్యం ఉంది. ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండగా ఉన్నాం. ఉగ్రవాదంతో దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్నాం. ఉగ్రవాదానికి భారత్ పూర్తి వ్యతిరేకం. శాంతిస్థాపన అనేది అంత సులువైన విషయం కాదు. ఉనికి కోసం యూదులు అనేక కష్టాలు పడ్డారు'.. ఇజ్రాయెల్‌ను గుర్తించిన 1950లోనే నేనూ జన్మించా. ఇజ్రాయెల్‌తో భారత్‌కు చరిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ పౌరులను హమాస్ చంపడం దారుణం. ఇజ్రాయెల్ పౌరుల హత్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించం. పాలస్తీనా సమస్యలపై స్పందించాల్సిన సమయం వచ్చింది. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ వైఖరి వీడాలి. భారత్ ఎప్పుడూ చర్చలు, శాంతినే కోరుకుంటుంది' అని అన్నారు. ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ పార్లమెంటులో ఘనస్వాగతం లభించింది. ఇజ్రాయెల్ పార్లమెంటు 'నెస్సెట్'ను ఉద్దేశించి మోదీ బుధవారంనాడు ప్రసంగించారు. పార్లమెంటు హాలులోకి మోదీ ప్రవేశించగానే సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో మోదీకి స్వాగతం పలికారు. 'మోదీ... మోదీ' నినాదాలు హోరెత్తించారు. సాధారణంగా అమెరికా అధ్యక్షుడు వంటి అత్యంత కీలక మిత్రదేశాల అధినేతలకు మాత్రమే దక్కే ఈ అరుదైన గౌరవం భారత ప్రధానికి దక్కడం విశేషం. నెస్సెట్ స్పీకర్ అమీర్ ఒహానా మాట్లాడుతూ, నెస్సెట్ స్పీకర్‌గా సభలో ప్రసంగించనున్న తొలి ప్రధానిని ఆహ్వానించే అవకాశం దొరకడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. 'థాంక్యూ ప్రైమ్ మినిస్టర్ మోదీ' అంటూ హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

# యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు


### సత్యం కోసం పోరాడటం మా వారసత్వం..

### ప్రభుత్వానిది నియంతృత్వ వైఖరి ■ ప్రియాంక గాంధీ నిప్పులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఢిల్లీ వేదికగా జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో భారత్–అమెరికా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా తప్పుపట్టారు. ప్రభుత్వ చర్యను "సిగ్గుచేటు"గా అభివర్ణిస్తూ ఆమె బుధవారం సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. "సత్యం కోసం శాంతియుత మార్గంలో పోరాడటం మన గర్వించదగిన వారసత్వం. ఇది మహాత్మా గాంధీ, లక్షలాది మంది మన పూర్వీకుల నుంచి మాకు అబ్బిన గుణం" అని ప్రియాంక పేర్కొన్నారు. ప్రపంచ దేశాల ఒత్తిడికి తలొగ్గి భారతదేశ ప్రయోజనాలను పణంగా పెట్టిన ప్రధానికి, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వరం పెంచడం 1.4 బిలియన్ల భారతీయుల ప్రయోజనాలకు అత్యవసరమని ఆమె స్పష్టం చేశారు. ప్రజా గొంతుకను వినిపించినందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులపై ఇలాంటి కఠిన చర్యలు తీసుకోవడం ఖండించదగినదని, కాంగ్రెస్ పార్టీ తన నిర్భయ సైనికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత శుక్రవారం (ఫిబ్రవరి 20) భారత్ మండపంలో జరిగిన ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి, ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు ఉన్న టీ–షర్టులతో నిరసన తెలిపారు. ఈ ఘటనలో కుట్ర దాగి ఉందన్న ఆరోపణలతో పోలీసులు యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను మంగళవారం అరెస్టు చేశారు. ఆయనతో పాటు మరో ఏడుగురు కార్యకర్తలను అరెస్టు చేసి, వారిపై అల్లర్లకు పాల్పడినట్లు, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించినట్లు అభియోగాలు మోపారు. ఈ అరెస్టులపై కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం తన వైఫల్యాలను ప్రశ్నించేవారిని అక్రమంగా జైలుకు పంపుతోందని ఆరోపిస్తున్నాయి.

# విరోష్ జంటకు ప్రధాని శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. వీరి వివాహం ఉదయ్ పూర్ లో జరగనుంది. రష్మిక, విజయ్ వివాహం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఉన్న ఐటీసీ హోటల్లో గ్రాండ్ గా జరగనుంది. వారి వివాహ వేదిక వద్ద మూడు అంచెల భద్రతను మోహరించినట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులు, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం, అంతర్జాతీయ భద్రతా మధ్య ఈ వేడుక జరగనుంది. వీరి వివాహానికి కొద్దిమంది అతిధులు మాత్రమే హాజరుకానున్నారు. ఇప్పటికే అంబానీ ఫ్యామిలీ ఉదయ్‌పూర్‌కు చేరుకుంది. అదేవిధంగా విజయ్ దేవరకొండ , రష్మిక వివాహానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రధాని మోడీ లేఖ రాశారు. ఫిబ్రవరి 26 న విజయ్, రష్మిక వివాహం జరగనుంది. కాబోయే వధూవరులకు మోడి శుభాకాంక్షలు తెలిపారు. సప్తపదితో జీవితాంతం స్నేహంతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందజేశారు.

# ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల కదలికల కలకలం

### బిష్ణోయ్ లీగల్ టీమ్‌పై కాల్పులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** దేశ రాజధానిలో మరోసారి గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం రేపాయి. తీహార్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ లీగల్ టీమ్‌ను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ తరఫున కోర్టు కేసులను వాదించే న్యాయవాదుల బృందం వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా లీగల్ టీమ్ వాహనంపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీటీవీ (అఅ÷ఎ) ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది గ్యాంగ్ వార్‌లో భాగమా లేక లాయర్లను భయపెట్టడానికి చేసిన ప్రయత్నమా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. కాగా, లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇప్పటికే అనేక హై–ప్రొఫైల్ హత్యలు, బెదిరింపుల కేసుల్లో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతని లీగల్ టీమ్‌పై దాడి జరగడం సంచలనంగా మారింది.

## డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్య, అధికారులతో కలిసి సమీక్ష**



**నేటి సాక్షి , సిరిసిల్ల(శివకుమార్):** జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో బుధవారం నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి ఆరోగ్య చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయితో కలిగే ఇబ్బందులపై యువత, విద్యార్థులకు ఎక్సైజ్, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష,పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం



**నేటి సాక్షి,నారాయణపేట, (ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కిస్తాపూర్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ కిష్టాపూర్ పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు బుధవారం ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు చేపట్టి కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జిల్లా కలెక్టర్‌గా కె . సుహాసిని, జిల్లా విద్యాశాఖాధికారిగా (డిఈఓ) జె. కృష్ణవేణి, మండల విద్యాశాఖాధికారిగా (ఏఈఓ) శివప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలిగా. నందినిల పాత్రలను పోషించారు. అధికారుల బాధ్యతలు, విధులు గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నడిపించారు. అసెంబ్లీ నిర్వహణ, తరగతుల బోధన, పాఠశాల పరిపాలన వంటి కార్యక్రమాలను విద్యార్థులే చేపట్టి తమ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరియు బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ వేడుకలు పాఠశాల వాతావరణంలో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపి విజయవంతంగా ముగిశాయి.

## ఇంటర్ వార్షిక పరీక్షలపై ఆకస్మిక తనిఖీ

**ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు....**



**నేటి సాక్షి,నారాయణపేట,(ఇమామ్ సాబ్):** బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను డీఎస్పీ నల్లపు లింగయ్య తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు సిబ్బందికి భద్రత పరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును, భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసెందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేశామని మరియు 163 (144) సెక్షన్ అమల్లో ఉన్నందున అనవసర గుంపులు ఏర్పడకుండా చూడాలని, సెల్‌ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించవద్దని ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా కఠినంగా వ్యవహరించాలని అధికారులను డీఎస్పీ ఆదేశించారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని ఆయన తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణా సమయంలోనూ, పరీక్షలు ముగిసిన అనంతరం జవాబు పత్రాలను పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తుతో సురక్షితంగా పోస్ట్ ఆఫీస్‌కు తరలించాలని ఆయన సూచించారు. డిఎస్పితో పాటు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ



- బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు
- పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**నేటి సాక్షి , జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా బుధవారం జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్ (బాలుర) జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

**విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్**

పరీక్షా కేంద్ర పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు విషయాన్ని అధికారులు పాటించాలని సూచించారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని కోరారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో ఒకే విధమైన ప్రమాణాలు పాటించాలని తెలిపారు.వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో డిఐఈవో నారాయణ, తహసీల్దార్ రామ్మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి మండలంలో బ్లాక్ స్పాట్స్ పరిశీలన

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**నేటి సాక్షి,కుమురం భీమ్:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల పరిధిలోని ఇందాని, గణేష్‌పూర్, సోనాపూర్, వాంకిడి, కమాన్ ఎక్స్ రోడ్ ప్రాంతాలలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్‌ను జిల్లా ఎస్పీ నితికా పంత్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల సంస్థ (NHAI) అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించిన ఎస్పీ, రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో స్పష్టమైన సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, సోలార్ లైటింగ్ సదుపాయాలు కల్పించడం, అవసరమైన చోట్ల రోడ్ బంప్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలను వెంటనే అమలు చేయాలని తెలిపారు. అలాగే రోడ్డు భద్రతకు సంబంధించిన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ సూచనలు, రిఫ్లెక్టివ్ మార్కింగ్స్ సమర్థవంతంగా అమలు చేస్తే వాహనదారులు మరింత జాగ్రత్తగా ప్రయాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రోడ్డు మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం కూడా అత్యంత ముఖ్యమని ఎస్పీ అన్నారు. పోలీస్ శాఖ మరియు సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా కృషి చేయాలని



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, వాంకిడి సిఐ సత్యనారాయణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, వాంకిడి ఎస్ఐ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ



- చిన్నారుల సంక్షేమమే ప్రాధాన్యం: కౌన్సిలర్ కాముని మురళి

**నేటి సాక్షి గజ్వేల్:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో గల అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక కౌన్సిలర్ కాముని మురళి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో అందుతున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యా కార్యక్రమాల అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తాయని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న పోషకాహారం, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు అందించే సేవలు సక్రమంగా చేరాలనే ఉద్దేశంతో ఈ సందర్శన చేపట్టినట్లు తెలిపారు. పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతపై సిబ్బందిని ప్రశంసించారు. కేంద్రంలోని హాజరు నమోదు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్, పోషకాహార సరఫరా వివరాలు పరిశీలించిన ఆయన, శుభ్రత మరియు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అవసరమైన మౌలిక సదుపాయాల మెరుగుదలకు తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారుల ఆరోగ్యం, విద్య విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు, వార్డు నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి రాజు, హెచ్ఎం చంద్రకళ, రాజు,అంగన్వాడీ శిరీష, అనిత,టీచర్ అలివేణి హరిత, భవిత సెంటర్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆశ జ్యోతి ఏఎన్ఎం అరుణ, ఆశాలు స్వప్న, సంతోషలతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

- కేంద్ర ప్రభుత్వం నియంత్రత్వ పోకడలకు అరెస్ట్ లు నిదర్శనం
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తాటిపర్తి వినూత్న రెడ్డి

**నేటి సాక్షి ,జగిత్యాల టౌన్, (పూరెళ్ల బాపు ):** ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చీబ్ తో పాటు మరో 8 మంది యూత్ కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి వినూత్న రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వినూత్న రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు లేకుండా ఆంక్షలు, అరెస్ట్ లు చెయ్యడం విచారకరం అన్నారు.యువజన కాంగ్రెస్ నేతల అరెస్ట్ కేంద్ర ప్రభుత్వం నియంత్రత్వ ధోరణి నిదర్శనం అన్నారు. జాతి ప్రయోజనాల విషయంలో ప్రధాని మోదీ వ్యవహరించిన తీరుపై యూత్ కాంగ్రెస్ పోరాట స్ఫూర్తి హర్షనీయం అన్నారు. యువత, ప్రజల పక్షాన ఉంటూ ప్రజాపోరాటాల్లో భాగస్వామ్యం అవుతామని, అరెస్ట్ లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రధాని మోడీ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను విడనాడాలని వినూత్న రెడ్డి డిమాండ్ చేశారు.



# ఆరోగ్య రంగంలో పారదర్శకత లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదు

## ప్రైవేట్ ఆసుపత్రుల విధానాలపై ముజాహిద్ ఆందోళన



**నేటి సాక్షి , కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక వైద్య ఖర్చులు, అనవసర మెడికల్ పరీక్షలు, పూర్తి ఎం.ఆర్.పీ ధరలకు మందుల విక్రయం జరుగుతోందనే ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ విషయంపై సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కోరుట్లలో ఆరోగ్య రంగం సేవా మార్గం నుంచి వ్యాపార మార్గానికి మళ్లుతోందనే అనుమానాలు ప్రజల్లో పెరుగుతున్నాయని ముజాహిద్ పేర్కొన్నారు. చిన్నచిన్న చికిత్సలకే అధిక బిల్లులు వేయడం, అవసరానికి మించిన టెస్టులు సూచించడం వంటి అంశాలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని తెలిపారు. వైద్య సేవలు ప్రజలకు భరోసా కలిగించాల్సిన సమయంలో వ్యాపార ధోరణి పెరగడం సరికాదన్నారు. ఒకే రక్తపరీక్ష లేదా స్కానింగ్ టెస్ట్‌కు వేర్వేరు ఆసుపత్రుల్లో వేర్వేరు ధరలు వసూలు చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఫార్మా కంపెనీలు ఇచ్చే ట్రేడ్ డిస్కౌంట్లు రోగులకు అందకుండా పూర్తి ఎం.ఆర్.పీ ధరలకే మందులు విక్రయించడం పారదర్శకత లోపమని విమర్శించారు. రేట్ల విషయంలో స్పష్టమైన ప్రమాణాలు ఉండాలని డిమాండ్ చేశారు. ప్రతి టెస్ట్ వెనుక వైద్య కారణాన్ని రాతపూర్వకంగా ఇవ్వడం, ట్రీట్‌మెంట్ మరియు టెస్టుల రేట్లను ఆసుపత్రుల వద్ద బహిరంగంగా ప్రదర్శించడం అవసరమన్నారు. రోగులకు బయట మెడికల్ షాపుల నుంచి మందులు కొనుగోలు చేసే పూర్తి స్వేచ్ఛ కల్పించాలన్నారు. హాస్పిటల్ ఫార్మసీల యాజమాన్య వివరాలు కూడా పారదర్శకంగా ప్రకటించాలని సూచించారు. అన్ని ల్యాబ్ టెస్టులకు ప్రామాణిక కనీస-గరిష్ట రేట్లు నిర్ణయించి, ప్రతి ల్యాబ్ తమ రేట్ల జాబితాను బహిరంగంగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ఆరోగ్య శాఖ ప్రత్యేక రేట్ ఆడిట్ నిర్వహించి, ఆసుపత్రులపై తనిఖీలు చేపట్టాలని కోరారు. కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్-2019 మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ నిబంధనల ప్రకారం పారదర్శకత తప్పనిసరి అని గుర్తు చేశారు. 'ఆరోగ్యం సేవ-లాభాల దోపిడీ'కి వేదిక కాదు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతాం" అని మొహమ్మద్ ముజాహిద్ హెచ్చరించారు.

# పంటపొలాల్లో స్కూల్ టాటా ఏస్ వ్యాను బోల్తా..!

- నలుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు 15 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు
- మల్లాపూర్ శివారులో ఉదయం ప్రమాదం - జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి తరలింపు





**నేటి సాక్షి - మల్లాపూర్,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్ర శివారులో బుధవారం ఉదయం ప్రైవేట్ స్కూల్‌కు చెందిన టాటా ఏస్ (మ్యాజిక్) వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. ఆ వ్యానులో సుమారు 15 మంది విద్యార్థులు ప్రయాణిస్తుండగా నలుగురు చిన్నారులకు తీవ్ర గాయాలు కాగా, మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి గాయపడిన వారిని జగిత్యాల ఆసుపత్రులకు తరలించారు.

### రోజువారీ ప్రయాణంలోనే ప్రమాదం

మల్లాపూర్ మండలంలోని వాల్గొండ తదితర గ్రామాల నుంచి విద్యార్థులను తీసుకుని మల్లాపూర్‌లోని ప్రైవేట్ స్కూల్‌కు (మోడల్ స్కూల్ సమీపంలో) వెళ్తున్న టాటా ఏస్ /టాటా మ్యాజిక్ వాహనం గ్రామ శివారులో అదుపు తప్పింది. రోడ్డు పక్కనున్న పంటపొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రతిరోజూ మాదిరిగానే విద్యార్థులను స్కూల్‌కు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించడం ఆందోళనకు గురిచేసింది.

### వెంటనే సహాయక చర్యలు

ఘటన స్థానికుల దృష్టికి చేరగానే వారు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. బోల్తా పడిన వాహనంలో ఉన్న చిన్నారులను బయటకు తీసి సమీప ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గాయపడిన విద్యార్థులను ముందుగా మల్లాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, తీవ్ర గాయాలపాలైన నలుగురిని మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన వారందరికీ చికిత్స కొనసాగుతోంది. వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

### ప్రమాదానికి కారణాలపై విచారణ

ప్రాథమిక సమాచారం ప్రకారం వాహనం అదుపు తప్పడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అయితే వేగం ఎక్కువగా ఉండడమా, రోడ్డు పరిస్థితుల ప్రభావమా, డ్రైవర్ నిర్లక్ష్యమా లేదా వాహన సాంకేతిక లోపమా అనే అంశాలు ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. మల్లాపూర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ వివరాలు, వాహనం ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్లు తదితర అంశాలపై సమగ్ర తనిఖీలు కొనసాగుతున్నాయి.



### భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు

ఈ ప్రమాదం స్థానికంగా కలకలం సృష్టించింది. రోడ్డు పక్కనే పొలాలు ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే రోజూ ఈ మార్గంలో ప్రయాణించే స్కూల్ వాహనాల భద్రత, గ్రామీణ రోడ్ల పరిస్థితి, డ్రైవర్ల శిక్షణ, వాహనాల ఫిట్‌నెస్ వంటి అంశాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఆసుపత్రులకు చేరుకుని తమ పిల్లల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలు, విచారణ నివేదికలు రాబోయే రోజుల్లో వెలువడనున్నాయి. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయం కొరకు స్థల పరిశీలన



- కోరుట్లలో ప్రతిపాదిత భూమిని పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత
- మౌలిక సదుపాయాలు, భూ రికార్డులపై సమగ్ర ఆరా

**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్లలో ప్రతిపాదిత జవహర్ నవోదయ విద్యాలయం స్థలాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత సవివరంగా పరిశీలించారు. విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించే దిశగా భూమి ఎంపిక, మౌలిక సదుపాయాలు, భూ రికార్డులపై సమగ్రంగా ఆరా తీశారు. కోరుట్లలో గుర్తించిన ప్రతిపాదిత స్థలాన్ని అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భూమి మొత్తం విస్తీర్ణం, సరిహద్దులు, చేరుకునే రహదారులు, సమీప ప్రాంతాల పరిస్థితి తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాలయం నిర్మాణానికి అనువైన వాతావరణం ఉండేలా అన్ని అంశాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు, విద్యుత్, రహదారి వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన నివేదికలు సిద్ధం చేసి, ప్రతిపాదనలను త్వరితగతిన ఉన్నతాధికారులకు పంపించాలని తెలిపారు. భూమికి సంబంధించిన రికార్డులను సవివరంగా పరిశీలించి ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలు పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా ప్రాంతీయ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, డిప్యూటీ తహసీల్దార్ ఫరూక్, సంబంధిత శాఖల అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# దారుల్ అన్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో రంజాన్ రేషన్ కిట్లు పంపిణి

**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్:** కాగజ్ నగర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్హాల్లో దారుల్ అన్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం రంజాన్ రేషన్ కిట్లు పంపిణి చేసినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ముఫాఖం అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వివిధ వార్డుల్లో ముందస్తుగా ఇంటింటికి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించినట్లు వారు తెలిపారు. పేద ప్రజలు, వితంతువులు, కూలీ పనిచేసే వారు, వికలాంగులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన 120 మందికి కిట్లు అందజేసినట్లు వెల్లడించారు. ప్రతి కిట్‌లో బియ్యం, పప్పు, చక్కెర, పసుపుపొడి, మిర్చిపొడి, నూనె, అల్లం, ఎల్లిపాయ, గోధుమ పిండి, ఉప్పు,లవంగం, ఎలైచి, పట్టా, షజీరా, జావేత్రి, జైఫాల్, నక్షత్రపు పువ్వు వంటి నిత్యావసర సరుకులను సమగ్రంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రంజాన్ సందర్భంగా అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరుకుల పరిమాణాన్ని సమతుల్యంగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.అదే విధంగా లబ్ధిదారులైన 120 మందికి ఒక్కొక్కరికి 200 రూపాయలు చొప్పున నగదు ,అదే విధంగా 150 సభ్యులకు 300 రూపాయలు,చొప్పున నగదు సహాయం అందజేసినట్లు తెలిపారు. పండుగ సమయాల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఈ సహాయం కొంతమేర ఉపశమనం కలిగిస్తుందని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో



జాయింట్ సెక్రటరి హఫీజ్ రియాజ్, కోశాధికారి రహీం మల్నాస్, అబ్దుల్ షకీర్, ట్రస్టు సభ్యులు షేక్ నసీర్, ముఫీద్ అలీ,అబ్దుల్ ముఖీమ్, షేక్ ముస్తహిద్ అలీ, ఖాజా సలావుద్దీన్ ,ముక్రం అహ్మద్, మొహమ్మద్ అలీం,తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓల సమావేశం

### మరికల్ తాసిల్దార్ రామకోటి....



**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం బిఎల్ఓల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల తాసిల్దార్ రామకోటి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో మండల ఆర్ఐలు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

### టిఎంఐవి రాష్ట్ర నాయకులు చుంచు మల్లేశం



**నేటి సాక్షి, ఎండపల్లి:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరా జాతరలో కుల వివక్ష కారణంగా రెండు నెలల పసిపాప మరణించిన ఘటనపై టి.ఎం.ఐ.వి రాష్ట్ర నాయకులు చుంచు మల్లేశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితులపై తక్షణమే హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రజక సామాజిక వర్గానికి చెందిన చంద్రకళ తన కుటుంబంతో కలిసి మల్లన్న స్వామి దర్శనానికి వెళ్లగా అక్కడి అగ్రవర్ణ కులాలకు చెందిన కొందరు వ్యక్తులు వారిని అడ్డుకొని, దర్శనం టికెట్ పేరుతో గొడవకు దిగడం హేయమైన చర్య అని అన్నారు. అంతేకాకుండా పసి బాలింత అని చూడకుండా తనపై దాడి చేస్తున్న క్రమంలో పుట్టిన రెండు నెలల పసి పాపని చూసైనా కనికరించండి అన్న కనికరం లేకుండా పసి పాపని కింద పడేసి కాలితో తొక్కడం వలన ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కులం పేరుతో ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాయడమే అని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కేవలం కుల వివక్ష కేసులతో సరిపెట్టకుండా హత్యాకేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన పాప కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక సహాయం ప్రకటించాలని, భవిష్యత్తులో ఇలాంటి కుల వివక్ష ఘటనలు జరుగకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాలను అమలు చేయాలని మల్లేశం పేర్కొన్నారు.

# ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలి


### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

### హాజరైన అదనపు ఎస్పీ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులు



**నేటి సాక్షి ,సిరిసిల్ల (శివకుమార్):** ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజ్, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన సర్వే వివరాలపై ఆరా తీశారు.వివిధ ప్రధాన రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు పైకి అడ్డుగా వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. పలు జంక్షన్లు, రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ లలో కచ్చితంగా నో హెల్మెట్ .. నో పెట్రోల్ అమలు చేయాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని, ఓవర్ లోడ్ తో వెళ్ళే సరుకు వాహనాలపై దృష్టి సారించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, ఈఈ నేషనల్ హై వేస్ సురేష్ రాథోడ్, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే డీఈ అన్నయ్య, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత




**నేటి సాక్షి-మేడిపల్లి:** భీమారం మండలం రంగాపూర్ ప్రాజెక్టు నుండి అక్రమంగా ఇసుకను తవ్వి మూడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను బుధవారం రోజు భీమారం గ్రామస్తులు అడ్డుకొని ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ కు సమాచారం అందించారు. ఏఈ శ్రీనివాస్ హుటాహుటిన అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల వద్దకు వచ్చి సేఫ్ కస్టడీలోకి తీసుకొని స్థానిక మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు ట్రాక్టర్లను తరలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాజెక్టు నుండి ఎవరైనా అక్రమంగా ఇసుకను తీసి తరలిస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# న్యూజిలాండ్ సూపర్ విక్టరీ

## శ్రీలంక ఔట్

**కొలంబో:** ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో సూపర్-8 పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. కొలంబో వేదికగా జరిగిన కీలక మ్యాచ్‌లో శ్రీలంకను 61 పరుగుల తేడాతో ఓడించింది న్యూజిలాండ్ జట్టు... ఈ విజయంతో న్యూజిలాండ్ సెమీఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోగా, శ్రీలంక టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. టాస్ గెలిచిన శ్రీలంక ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 168 పరుగులు చేసింది. ఆరంభంలో ఫిన్ అలెన్ త్వరగా ఔటైనా, టిమ్ సీఫెర్ట్ (34) కొంత స్థిరత్వం ఇచ్చాడు. గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర కీలక భాగస్వామ్యంతో స్కోరును ముందుకు నడిపించారు. మధ్య ఓవర్లలో వికెట్లు పడినా, చివర్లో మిచెల్ సాంట్నర్, కోల్ మెక్‌కాంచీ వేగంగా పరుగులు జోడించి జట్టును పోటీదక్షమైన స్కోరుకు చేర్చారు.

### శ్రీలంక బ్యాటింగ్ వైఫల్యం

ఇక, 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలోనే షాక్ తగిలింది. తొలి బంతికే పాతుమ్ నిస్సాంక ఔటవడంతో ఒత్తిడి పెరిగింది. వరుసగా వికెట్లు కోల్పోయిన లంక జట్టు కోలుకోలేకపోయింది. కమిందు మెండిస్ (31) మాత్రమే కొంత ప్రతిఘటన చూపించాడు. న్యూజిలాండ్ బౌలర్లలో రచిన్ రవీంద్ర అద్భుత ప్రదర్శనతో నాలుగు వికెట్లు తీసి మ్యాచ్‌ను తమవైపు తిప్పాడు. మాట్ హెన్రీ రెండు వికెట్లు పడగొట్టగా, సాంట్నర్, ఫిలిప్స్ తలా ఒక వికెట్ సాధించారు. శ్రీలంక 20 ఓవర్లలో 8 వికెట్లకు 107 పరుగులకే పరిమితమైంది.

### పాయింట్ల పట్టికలో పరిస్థితి

గ్రూప్-2లో ఇంగ్లాండ్ ఇప్పటికే రెండు విజయాలతో సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. న్యూజిలాండ్ ఈ విజయంతో రెండో స్థానంలో నిలిచి ఆశలను నిలబెట్టుకుంది. ఇక శ్రీలంకకు పాయింట్లు లేకపోవడంతో టోర్నమెంట్ నుంచి అధికారికంగా బయటపడింది. మరోవైపు పాకిస్తాన్‌కు ఇంకా అవకాశాలు ఉన్నప్పటికీ, తదుపరి మ్యాచ్‌ల ఫలితాలపై వారి భవితవ్యము ఆధారపడి ఉంది. న్యూజిలాండ్ తన తదుపరి మ్యాచ్‌లో గెలిస్తే నేరుగా సెమీస్ చేరే అవకాశాలు బలపడతాయి. మొత్తంగా చూస్తే, కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్ టోర్నమెంట్ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. న్యూజిలాండ్ అద్భుత ప్రదర్శనతో సూపర్ విక్టరీ సాధించగా, శ్రీలంక సెమీఫైనల్ రేస్ నుంచి నిష్క్రమించడం అభిమానులకు నిరాశ కలిగించింది.






# ఐసీసీ ఈవెంట్ సాంగ్

### అభిమానులకు ప్రత్యేక ట్రీట్ అందించనున్న అనిరుధ్ లైవ్ పెర్ఫార్మెన్స్!

**చెన్నై:** క్రికెట్, సంగీతం కలిసే అరుదైన వేడుకకు చెన్నై సిద్ధమవుతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు అనిరుధ్ రవిచందర్ ఐసీసీ అధికారిక ఈవెంట్ సాంగ్ "ఫీల్‌ది థ్రిల్"ను ఫిబ్రవరి 26న చెన్నైలోని ప్రసిద్ధ ఎంఏ చిదంబరం స్టేడియం (చెపాక్)లో లైవ్‌గా ప్రదర్శించనున్నారు. ఇండియా ఉ జింబాబ్వే మ్యాచ్‌కు ముందు ఈ ప్రత్యేక సంగీత కార్యక్రమం జరగనుంది. ఈ టీ20 టోర్నమెంట్ ప్రారంభమైనప్పటి నుంచి అభిమానుల్లో ఉత్సాహం కొనసాగుతుండగా.. అనిరుధ్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఈ మ్యాచ్‌కు మరింత ప్రత్యేకతను తీసుకురానుంది. తన ఎనర్జిటిక్ మ్యూజిక్, స్టేజ్ ప్రెజెన్స్‌తో ప్రసిద్ధి చెందిన అనిరుధ్ ఈ అధికారిక గీతాన్ని స్వయంగా కంపోజ్ చేసి పాడారు. దీంతో ఈ సాంగ్ ఐసీసీ ఈవెంట్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. "ఫీల్‌ది థ్రిల్" పాట టీ20 క్రికెట్ ను ప్రతిబింబించేలా రూపొందించబడింది. దేశభక్తి, క్రికెట్‌పై అభిమానుల అభిమానం, ఆటలోని భావోద్వేగాలను ఈ పాట ప్రతిబింబిస్తుంది. ఈ పాట ఐసీసీ చేపట్టిన పెద్ద ప్రచార కార్యక్రమంలో భాగంగా రూపొందించబడింది. ఈ క్యాంపెయిన్ ప్రధాన ఉద్దేశ్యం దేశాల మధ్య పోటీ ఉన్నప్పటికీ, క్రికెట్ ప్రపంచాన్ని ఒకటిగా కలుపుతుందనే సందేశాన్ని ఇవ్వడం. అభిమానులు కేవలం మ్యాచ్‌ను చూడటం మాత్రమే కాదు, ప్రతి క్షణాన్ని అనుభవిస్తారని ఈ పాట తెలియజేస్తుంది. ఈ సాంగ్ గురించి అనిరుధ్ మాట్లాడుతూ.. క్రికెట్ ప్రపంచవ్యాప్తంగా ఒకే భావోద్వేగాన్ని కలిగిస్తుందని అన్నారు. "ప్రతి చీర్, ప్రతి నిశ్శబ్దం, ప్రతి హార్ట్ బీట్ క్రికెట్ సమయంలో ఒకే రీతిలో కలుస్తాయి" అని అన్నారు. ఈ ఐసీసీ అధికారిక పాటతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఒకే వేదికపైకి తీసుకురావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.

# రన్ రేట్ లైట్!

## టీమిండియా సెమీస్‌కు చేరే ఒకే ఒక మార్గం



**ఢిల్లీ:** ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026లో వరుస విజయాలతో దూసుకుపోతున్న టీమిండియాకు సౌతాఫ్రికా షాక్ ఇచ్చింది.. దీంతో, లెక్కలు మారిపోయాయి.. వరల్డ్‌కప్‌లో టీమ్ ఇండియా ప్రయాణం ఇప్పుడు అత్యంత ఉత్కంఠభరితమైన దశకు చేరుకుంది. సూపర్-8లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 76 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం భారత సెమీస్ అవకాశాలను క్లిష్టతరం చేసింది. ప్రస్తుతం భారత్ నెట్ రన్ రేట్ -3.00 కంటే తక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం.

### వెస్టిండీస్ దెబ్బ.. రన్ రేట్ కష్టాలు!

ఒకవైపు భారత్ భారీ ఓటమితో కుదేలైతే, మరోవైపు వెస్టిండీస్ జట్టు జింబాబ్వేపై 107 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసి తన రన్ రేట్‌ను +5.00 దాటించింది. దీనివల్ల రన్ రేట్ పరంగా వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలను భారత్ అధిగమించడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది.

### భారత్ ముందున్న ఏకైక మార్గం (1):

నెట్ రన్ రేట్ గందరగోళం లేకుండా భారత్ సెమీస్‌కు వెళ్లాలంటే ఇలా జరగాలి..

- భారత్ తన తదుపరి రెండు మ్యాచ్‌ల్లో (జింబాబ్వే మరియు వెస్టిండీస్) తప్పనిసరిగా భారీ తేడాతో గెలవాలి.. అదే సమయంలో, దక్షిణాఫ్రికా జట్టు వెస్టిండీస్‌ను ఓడించాలి.
- ఒకవేళ దక్షిణాఫ్రికా తన మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిస్తే అది 6 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటుంది. అప్పుడు భారత్ తన రెండు మ్యాచ్‌లు గెలిచి 4 పాయింట్లతో రెండో స్థానంలో సెమీస్‌కు చేరుకుంటుంది.

### మరో క్లిష్టమైన మార్గం (2)

ఒకవేళ వెస్టిండీస్ జట్టు దక్షిణాఫ్రికాను ఓడించినట్లయితే.. జింబాబ్వే జట్టు దక్షిణాఫ్రికాను ఓడించాలని మనం కోరుకోవాలి. అప్పుడు దక్షిణాఫ్రికా 2 పాయింట్లతో ఆగిపోతుంది. భారత్ తన రెండు మ్యాచ్‌లు గెలిస్తే 4 పాయింట్లతో వెస్టిండీస్‌తో కలిసి సెమీస్‌కు వెళ్తుంది.

### నేడే నిర్ణయాత్మక మ్యాచ్..

గురువారం జరగబోయే మ్యాచ్‌లు సెమీఫైనల్ రేసును ఖరారు చేయనున్నాయి. దక్షిణాఫ్రికా వర్సెస్ వెస్టిండీస్ మ్యాచ్ ఫలితం మొదట వస్తుంది. ఆ తర్వాతే భారత్ వర్సెస్‌జింబాబ్వే మ్యాచ్ జరుగుతుంది. అంటే భారత్ మైదానంలోకి దిగే సమయానికి తాము సెమీస్ రేసులో ఉండాలంటే ఎంత తేడాతో గెలవాలి.. లేదా ఏ సమీకరణం పని చేస్తుందనే దానిపై పూర్తి స్పష్టత వస్తుంది. మొత్తంగా ప్రస్తుతానికి రన్ రేట్ గురించి ఆలోచించడం కంటే, జింబాబ్వే మరియు వెస్టిండీస్‌లపై భారీ విజయాలు నమోదు చేయడమే టీమ్ ఇండియా ముందున్న ఏకైక లక్ష్యం.

# షోయబ్ మాలిక్ నాలుగో పెళ్లి?

**ఢిల్లీ:** పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆయన నాలుగో పెళ్లికి సిద్ధమవుతున్నారంటూ సోషల్ మీడియాలో వైరల్ పోస్టులు చక్కర్లు కొట్టాయి. ముఖ్యంగా పాకిస్థాన్ నటి లైబ ఖాన్ తో వివాహం చేసుకోబోతున్నారనే వార్త తెగ వైరల్ గా మారింది. దీంతో అభిమానుల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. కొన్ని సోషల్ మీడియా హ్యాండిల్స్, ఫ్యాన్ పేజీలు షోయబ్ మాలిక్ త్వరలో లైబా ఖాన్‌ను పెళ్లి చేసుకోబోతున్నారంటూ పోస్టులు షేర్ చేశాయి. గతంలో ఇద్దరి పేర్లు గాసిప్‌ల్లో వినిపించిన నేపథ్యంలో ఎలాంటి అధికారిక ధృవీకరణ లేకుండానే ఈ వార్త పెళ్లి రూమర్లుగా మారింది. అయితే వైరల్ అయిన ఈ వార్త పూర్తిగా అసత్యమని తేలింది. షోయబ్ మాలిక్ మరో పెళ్లికి సిద్ధమవుతున్నారనే విషయానికి ఎలాంటి అధికారిక ప్రకటన, విశ్వసనీయ సమాచారం లేదా ఆధారాలు లేవు. ఇది కేవలం సోషల్ మీడియాలో వ్యాపించిన నిర్ధారణలేని గాసిప్ మాత్రమే. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే.. లైబా ఖాన్ ఇప్పటికే 2026 జనవరిలో మదీనాలో వ్యాపారవేత్త జవాద్‌ను వివాహం చేసుకున్నారు. ఆమె తన పెళ్లి ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. దీంతో షోయబ్ మాలిక్‌తో ఆమె వివాహం జరుగుతుందన్న వార్త పూర్తిగా అబద్ధం. ప్రస్తుతం షోయబ్ మాలిక్ పాకిస్థాన్ నటి సనా జావేద్ తో వివాహ బంధంలో ఉన్నారు. 2024 ప్రారంభంలో వీరు పెళ్లి చేసుకున్నారు. ఇటీవలే తమ వివాహ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకున్నారు.



# రింకు సింగ్ ఈజ్ బ్యాక్!



**ఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో సూపర్-8 దశలో ఉన్న టీమ్ ఇండియాకు భారీ ఊరట లభించింది. వ్యక్తిగత కారణాలతో స్వల్ప విరామం తీసుకున్న స్టార్ ఫినిషర్ రింకూ సింగ్ తిరిగి జట్టుతో చేరనున్నారు. గురువారం (ఫిబ్రవరి 26) జింబాబ్వేతో జరగనున్న కీలక పోరుకు ముందు అతను జట్టులోకి రావడం భారత శిబిరంలో ఉత్సాహాన్ని నింపింది. అయితే, రింకూ సింగ్ తండ్రి ఖంచంద్ సింగ్ తీవ్ర అనారోగ్యం పాలవ్వడంతో, కుటుంబ అత్యవసర పరిస్థితి కారణంగా రింకూ.. మంగళవారం జట్టును వీడి ఇంటికి వెళ్లారు. దీనితో జింబాబ్వేతో జరిగే మ్యాచ్‌లో అతను ఆడటంపై సందిగ్ధత నెలకొంది. అయితే, తాజా సమాచారం ప్రకారం అతని తండ్రి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉండటంతో, రింకూ తిరిగి జాతీయ విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నాడు. భారత బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో రింకూ సింగ్ తిరిగి జట్టులో చేరడాన్ని ధృవీకరించారు. "రింకూ సింగ్ బుధవారం (ఫిబ్రవరి 25) సాయంత్రం కల్లా తిరిగి జట్టులో చేరుతాడు. అతని తండ్రి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. ఇది పూర్తిగా వ్యక్తిగత విషయం. అతను తిరిగి రావడంతో జట్టులో తుది ఎంపికకు మరిన్ని అవకాశాలు మెరుగుపడతాయి," అని కోటక్ పేర్కొన్నారు.

### వరల్డ్ కప్‌లో రింకూ ప్రదర్శన

ప్రస్తుత ప్రపంచకప్‌లో రింకూ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. గత ఐదు ఇన్నింగ్స్‌ల్లో అతను కేవలం 24 పరుగులు మాత్రమే చేశాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన గత మ్యాచ్‌లో డకౌట్ అయినప్పటికీ, డెత్ ఓవర్లలో అతని హిట్టింగ్ సామర్థ్యంపై యాజమాన్యం పూర్తి నమ్మకంతో ఉంది. ఈ టోర్నీలో ఖూూ: 6 పరుగులు, నమీబియా: 1 పరుగు, పాకిస్తాన్: 11 పరుగులు, నెదర్లాండ్స్: 6 పరుగులు చేసిన రింకూ సింగ్.. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు..


### జింబాబ్వేపై తిరుగులేని రికార్డు

గతంలో జింబాబ్వేపై రింకూ సింగ్ ఆడిన రికార్డులు అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా హరారే వేదికగా జరిగిన మ్యాచ్‌లో అతను చేసిన 48 నాటౌట్ ఇన్నింగ్స్ జట్టును ఆదుకుంది. రేపటి మ్యాచ్ చెన్నైలోని చేపాక్ స్టేడియంలో జరగనుండటంతో, స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోగల రింకూ ఉనికి జట్టుకు కీలకం కానుంది. భారత్ ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిస్తేనే సెమీఫైనల్ రేసులో తమ అవకాశాలను మెరుగుపరచుకుంటుంది. ఈ నేపథ్యంలో రింకూ 'మిడాస్ టచ్' తిరిగి కనిపిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.




# ఇద్దరూ ఇద్దరే

## విజయ్, రష్మికల డిగ్రీలపై సోషల్ మీడియా షేర్



టాలీవుడ్ ప్రేమజంట విజయ్ దేవరకొండ- రష్మిక మంధాన ఫిబ్రవరి 26న పెళ్లి బంధంలోకి అడుగు పెట్టబోతున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ లో వీరి వివాహ వేడుకలు జరుగుతున్నాయి. ఇప్పటికే కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి ఈ జంట అక్కడికి చేరుకుంది. ఈ నేపథ్యంలో వీరిద్దరి వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా విద్యాభ్యాసానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల్లోకి రాకముందు విజయ్, రష్మిక ఇద్దరూ తమ చదువును పూర్తి చేసి తర్వాతే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. విజయ్ దేవరకొండ తొలుత హైదరాబాద్‌లోని లోకల్ స్కూల్‌లో చదివారు. ఆ తర్వాత పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి హయర్ సెకండరీ స్కూల్లో హాస్టల్‌లో ఉంటూ 10వ తరగతి వరకు చదివారు. అనంతరం హైదరాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ పూర్తి చేశారు. తర్వాత హైదరాబాద్‌లోని భద్రుక కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో కామర్స్ డిగ్రీ చేశారు. డిగ్రీ పూర్తయ్యాకే సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. మొదట క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి, తరువాత 'పెళ్లిచూపులు' సినిమాతో హీరోగా గుర్తింపు పొందారు. ఇక రష్మిక మందన్న మొదట కూర్గ్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత గొనికొప్పలోని స్కూల్‌లో స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేశారు. అనంతరం బెంగుళూరులోని ఎంఎస్ రామయ్య కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ సైన్స్ అండ్ కామర్స్ లో సైకాలజీ, జర్నలిజం, ఇంగ్లీష్ లిటరేచర్‌లో డిగ్రీ చేశారు. కాలేజీ రోజుల నుంచే మోడలింగ్ ప్రారంభించిన రష్మిక, తరువాత కన్నడ చిత్రం కిరిక్ పార్టీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా సక్సెస్‌తో దక్షిణాది ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ఇలా విజయ్ ? రష్మిక ఇద్దరూ డిగ్రీ పూర్తిచేసి తర్వాతే సినిమాల్లోకి వచ్చారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో స్టార్ హోదాలో కొనసాగుతున్నారు. ఇప్పుడు పెళ్లి బంధంతో ఒకటవుతున్న ఈ జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి వెడ్డింగ్ ఫోటోల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చదువులోనూ మెరుపులు మెరిపించిన ఈ స్టార్ కపుల్? జీవితంలోనూ సక్సెస్ ఫుల్ జర్నీ కొనసాగించాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు.



# తమిళ మూవీలో వైష్ణవి చైతన్య

తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.






# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

## తమన్నా భాటియా వెల్లడి

నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదు-రవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.

# ఊపేస్తున్న నాని ఆయా షేర్ సాంగ్

ప్రస్తుతం సోషల్ మీడియాలో నేచురల్ స్టార్ నాని 'ఆయాషేర్' మేనియా ప్రకంపనలు సృష్టిస్తోంది. తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి విడుదలైన ఈ స్పెషల్ సాంగ్ అటు టాలీవుడ్‌తో పాటు ఇటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లో రికార్డులను తిరగరాస్తోంది. ఈ పాటలో నాని చూపించిన మాస్ ఎనర్జీ మరియు సిగ్నేచర్ స్టెప్పులు చూస్తుంటే, ఆయన గత పవర్‌ఫుల్ పాత్రల ప్రభావాన్ని కూడా ఇది మించిపోయిందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. మరోవైపు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి 'ఔరా ఆఫ్ ఉస్తాద్' పాట కూడా ఇటీవలే విడుదలైంది. మొదట్లో ఈ పాట ట్రెండింగ్‌లో నిలిచినప్పటికీ, నాని 'ఆయాషేర్' వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. విడుదలైన కొన్ని గంటల్లోనే 'ఆయాషేర్' పాట 'ఉస్తాద్'ను వెనక్కి నెట్టి మ్యూజిక్ సెక్షన్‌లో టాప్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 'ఆయాషేర్ దెబ్బకి ఉస్తాద్ ఔరా గల్లంతయింది' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ అదిరిపోయే సాహిత్యం అందించారు. ఇప్పటికే ఈ పాటపై వేల సంఖ్యలో రీల్స్ వస్తుండగా, సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు అందరూ నాని మాస్ స్టెప్పులను అనుకరిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది.



Printed, Published and Owned by **MOHAMMAD ABDUL RAHEMAN,** and Printed at MM Printers, 1-227-3, MM Printers, REBBANA, KUMURAM BHEEM ASIFABAD- 504292, and Published from H.NO. 3-622, BAZARWADI, ASIFABAD, KUMRAMBHEEM ASIFABAD, MANCHERIAL, TELANGANA - 504293. **Editor: MOHAMMAD ABDUL RAHEMAN. RNI NO : TGTEL/25/A0273** Email: udyamakeratam@gmail.com. Phone No: **9030717172, 9391127717**

# 6 లక్షల విలువ గల 63 మొబైల్ ఫోన్లు రికవరీ

**మొబైల్ ఫోన్ పోయిన,చోరీకి గురైనా(wwwceirgovin CEIR ) అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ మహేష్ బి. గితే .**



**నేటి సాక్షి ,సిరిసిల్ల (శివకుమార్ ):**జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 6లక్షల రూ.విలువ గల 63 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఈరోజు సంబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైలో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజా తిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.పోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీకి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# పసికందు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి


**రాష్ట్ర యువజన సంఘాల నాయకుడు సంపతి ఉదయ్ కుమార్**



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** నాగర్ కర్నూల్ లో జరిగినటువంటి రెండు నెలల పసికందు రజక కుటుంబానికి చెందిన మౌనికను అత్యంత దారుణంగా కాలితో తన్ని హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర యువజన సంఘాల నాయకుడు సంపతి ఉదయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఐదు ఎకరాల భూమి 50 లక్షల నగదుతో ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాలను తేవాలని సంపతి ఉదయ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్లాస్టిక్ నిషేధంపై పోరాటం

**న్యాయవాది మధుసూదన్ రెడ్డి పోస్ట్ కార్డు ఉద్యమం**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్,(పూరెళ్ల బాపు ):** సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించాలని జగిత్యాలకు చెందిన ప్రముఖ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఉద్యమం చేస్తున్నారు. మధుసూదన్ రెడ్డి కి 2025 మే లో క్యాన్సర్ వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. అప్పటి నుండి బసవ తారకం హాస్పిటల్ లో చికిత్స చేసుకుంటు క్యాన్సర్ గూర్చి పోరాటం చేస్తున్నారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం గూర్చి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి లకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. అదేవిధంగా ఈ వ్యాధి బారిన ఇతరులు పడకుండా చర్యలు చేపట్టాలని, పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. జగిత్యాలలోని విద్యాసంస్థలు, న్యాయవాదుల ద్వారా ఇప్పటికి పది వేల పోస్ట్ కార్డుల ద్వారా సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కోసం మధుసూదన్ రెడ్డి ఉద్యమం చేస్తున్నారు.

# బీడీ కార్మిక రంగానికి కడకుంట్ల గంగారం చేసిన సేవలు మరువలేనివి



- **34వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**
- **కార్మిక హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు సేనాని**

**నేటి సాక్షి , కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** మొదటి తరం కమ్యూనిస్టు పార్టీ సేనాని, బీడీ కార్మిక సంఘం జాతీయ నేత స్వర్గీయ కడకుంట్ల గంగారం కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం జీవితాంతం చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పేర్కొన్నారు. బుధవారం ఆయన 34వ వర్ధంతి సందర్భంగా కోరుట్లలో ఘనంగా నివాళులు అర్పించారు. కీర్తిశేషులు కామ్రేడ్ కడకుంట్ల గంగారం 34వ వర్ధంతి సందర్భంగా సి. ప్రభాకర్ భవన్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో నాయకులు గంగారం జీవిత సేవలను స్మరించుకున్నారు.వక్తలు మాట్లాడుతూ 1965లో బీడీ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి రూపాయి పావలా కూలి నుండి ప్రారంభమైన వేతన వ్యవస్థలో యజమానులతో పోరాడుతూ కూలీల వేతనాలు పెంచించడంలో గంగారం కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రావిడెంట్ ఫండ్, బోనస్, కరువు భత్యం, పెన్షన్ వంటి సంక్షేమ హక్కుల కోసం నిరంతరం పోరాడి సాధించారని కొనియాడారు. బీడీ కార్మికుల కోసం సంక్షేమ ఆసుపత్రి ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పించడం ఆయన విశేష కృషిగా పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో బీడీ కార్మిక సంఘంతో పాటు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేశారని, చేనేత సహకార సంఘం ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి పోరాడారని గుర్తుచేశారు. కోరుట్లలో సూపర్ బజార్ మార్కెట్‌ను ఏర్పాటు చేసి అధ్యక్షత వహిస్తూ పేదలకు ప్రభుత్వ గిట్టుబాటు ధరలకు బియ్యం, గోధుమలు, గ్యాస్, చక్కెర తదితర నిత్యావసర సరుకులు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత గంగారం దక్కుతుందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయినా ప్రజాసేవలో వెనుకడుగు వేయలేదని నాయకులు తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగిస్తూ, కార్మికుల మధ్య నిలిచి వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నేతలు ఎండి మౌలానా, వామపక్ష పార్టీ నేతలు చింత భూమేశ్వర్, కొంచెం శంకర్, బీడీ కార్మిక సంఘం జిల్లా నేతలు కొక్కుల శాంత, ఎం.ఎం. రాధ, ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, మహమ్మద్ ఉస్మాన్, కిరణ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నేత మహమ్మద్ అక్రమ్ భాష, న్యాయవాది కడకుంట్ల సదాశివరాజు, ఎండి సమీర్, అందే వంశీకృష్ణ, మల్లాపూర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లను కలిసిన బీఆర్ఎస్ నాయకులు





- **పుష్పగుచ్ఛాలతో ఘన సన్మానం**
- **పట్టణ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ**

**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలో మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌ను బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు, నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కలిసి పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చైర్మన్, వైస్ చైర్మన్లను అభినందించి బాధ్యతల నిర్వహణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, శుభ్రత, నీటి సరఫరా వంటి అంశాల్లో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

### అభివృద్ధికి కట్టుబాటు

మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని బీఆర్ఎస్ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ప్రజలకు అందే సేవల్లో పారదర్శకత, వేగం పెంపొందించేందుకు పరస్పర సహకారం అవసరమని పేర్కొన్నారు. పట్టణాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు జాల వినోద్, పొట్ట సురేందర్, ఎండీ మోసిన్, టేకుల నరేష్, కొక్కెర వెంకటేష్, ఎలుగూరి శ్వేత, వసీ ఉర్ రెహమాన్, వసీం తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు అతిక్, ఆనంద్, ఎండీ అర్బజ్, ఎండీ అస్లాం మరియు కార్యకర్తలు హాజరయ్యారు.

# జగిత్యాల జిల్లాలో మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం



- **30 కేంద్రాల్లో నిర్వహణ - 253 మంది గైర్హాజరు**
- **జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత పరిశీలన**

**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం 30 పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. జనరల్ కోర్సులకు 6,879 మంది, ఒకేషనల్ కోర్సులకు 1,029 మంది విద్యార్థులు హాజరుకాగా, మొత్తం 253 మంది గైర్హాజరయ్యారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు నిర్వహించారు. జనరల్ కోర్సులకు సంబంధించి 6,879 మంది, ఒకేషనల్ కోర్సులకు 1,029 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 253 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారిక సమాచారం. మొదటి రోజు పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, విద్యార్థుల హాజరు శాతం, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత కోరుట్లలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలు, మెట్పల్లి బాలుర జూనియర్ కళాశాల, నలంద జూనియర్ కళాశాలలను సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది హాజరు తదితర అంశాలపై సమగ్రంగా విచారణ చేశారు.

### ఆలస్యంగా వచ్చిన విద్యార్థికి అనుమతి లేదు

ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి పది నిమిషాలు ఆలస్యంగా రావడంతో పరీక్షకు అనుమతి ఇవ్వలేదని అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### మాల్ ప్రాక్టీస్ కేసులు లేవు

జిల్లాలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జగిత్యాల నేతలు



- భోగ శ్రావణిపై లిఖితపూర్వక ఫిర్యాదు
- మున్సిపల్ టికెట్ల కేటాయింపులో అవకతవకలు, పార్టీ నిధుల దుర్వినియోగం ఆరోపణలు

**నేటి సాక్షి ,జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య )** జగిత్యాల జిల్లా బీజేపీ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును కలిసి, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి టికెట్ల కేటాయింపులో అవకతవకలు, పార్టీ నిధుల దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తూ లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. పలు ఆధారాలతో కూడిన నివేదికను అందజేసి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. నాయకులు పేర్కొన్న వివరాల ప్రకారం మున్సిపల్ ఎన్నికల సమయంలో గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకు టికెట్లు ఇవ్వకుండా, సర్వే పేరుతో కట్టుకథలు సృష్టించి తన అనుచరులకు టికెట్లు కేటాయించారని ఆరోపించారు. తాను కేటాయించిన అభ్యర్థుల్లో ఎవరికీ డిపాజిట్ కూడా దక్కలేదని రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.అదే విధంగా మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర పార్టీ కేటాయించిన నిధుల్లో కార్యకర్తలకు ఇవ్వకుండా సుమారు కోటి రూపాయల వరకు అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ అండదండలతో పార్టీని తన సొంత జాగీరుగా భావిస్తూ సీనియర్ నాయకులు, కార్యకర్తలను అవమానాలకు గురిచేస్తూ పార్టీకి నష్టం కలిగిస్తున్నారని వివరించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడిని కోరారు. ఫిర్యాదు అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును పూల బొకే, శాలువాతో సత్కరించారు. పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్ రెడ్డి, రెబల్ కౌన్సిలర్లు అరవ లక్ష్మి, ఏసీఎస్ రాజు, సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చీటీ చంద్రశేఖరరావు, చంద సుగుణాకర్ రావు, అక్కినపల్లి రవీందర్, ఆంకర్ సుధాకర్, అల్లాల భగవంతరావు, బలేటి శ్రీనివాస్, నవ్వుతూ సురేష్, బుర్ర ప్రమోద్, కుర్మచలం సతీష్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకుడు కే.నాగరాజుకు సన్మానం





- మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న

**నేటి సాక్షి పాములపాడు:** మండల కేంద్రమైన పాములపాడుకు చెందిన నిత్య సమాజ సేవకుడు కలబండి.నాగరాజుకు ఆయన చేసిన సామాజిక సేవకు గుర్తింపుగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు డీవీఎంసీ మెంబర్ లింగాల.నాగరాజు, జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, ముస్లిం మైనార్టీ సంఘం మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలి, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, సేవా భారతి (వై.ఆర్.డి.ఎస్) అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితర నాయకులతో కలిసి శాలువా కప్పి, పూలమాల మెడలో వేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, డీవీఎంసీ మెంబర్ ఎల్.నాగరాజు, ముస్లిం మైనార్టీ సంఘం మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు ఆర్.మురళీమోహన్, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితర నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కే.నాగరాజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతి కొరకు, చెంచు గిరిజనుల జీవనోపాధి కొరకు అధికారులతో, ప్రజా ప్రతినిధులతో వినతి పత్రాలు అందించి ఉపాధి హామీ పనులను కల్పించడం, వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం, వారికి ఆర్థిక సహకారం అందించడం, మతసామరస్యం కోసం, స్వాతంత్రం కోసం, విముక్తి కోసం కృషిచేసిన మహానుభావుల జయంతిలు, వర్ధంతిలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచడం వంటి అనేక అనేక సమాజ సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ప్రేమ వివాహాల సమస్యలను, కుటుంబాల సమస్యలను, ఆస్తుల సమస్యలను ఒక పెద్ద మనిషిగా ఆయన సామరస్యంతో పరిష్కారం చేయడం జరిగిందన్నారు. మొత్తానికి సమాజ సేవకుడు కె.నాగరాజు బహుజనుల రాజ్యాధికారం కొరకు కృషి చేయడం అనేది అందరికీ ఆదర్శమన్నారు. కనుక మనమందరము ఆయన మాదిరిగానే కులవతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా, మానవత్వంతో, మతసామరస్యంతో కలిసి వెలిసి ఉండి, ఏకమై ఈ దేశంలో రాజ్యమేలుతున్న మూఢనమ్మకాలను, మూఢాచారాలను, వివక్షతలను రూపుమాపి, నియంతల పాలనకు స్వస్తి పలకాలన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తేనె.మల్లికార్జున, మైమాకర్, ప్రసాద్, శాలు భాష, చిన్న ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కూతురు ఎంబీబీఎస్ కుమారుడు బిహెచ్ఎంఎస్

## సంతోషం వ్యక్తం చేసిన తండ్రీ. డాక్టర్. రాజు..





**నేటి సాక్షి పాములపాడు :** పాములపాడు మండల కేంద్రమైన మమతా క్లినిక్ ఆర్ ఎం పీ. వైద్యులు.. మద్దూరు. రాజు మద్దూరు రాధమ్మ ల కుమార్తె ఎం. మమతా ఎంబిబిఎస్.. కుమారుడు ఎం. రాజేష్. బీహెచ్ ఎం ఎస్ & సిసి ఎం. లుగా డాక్టర్లు గా పట్టాలు పొందడం జరిగింది.

### ఆర్ ఎం పీ. డాక్టర్. రాజు మాట్లాడుతూ..

ఈ సందర్భంగా మమత క్లినిక్ వైద్యులు ఎం రాజు మాట్లాడుతూ కుమార్తె ఎం. మమత ను నంద్యాల శాంతి రామ్ హాస్పిటల్ లో ఎంబిబిఎస్ కోర్సు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా నా కుమారుడు ఎం రాజేష్ బెంగళూరులోని, భగవాన్ బుద్ధ హోమియోపతి కళాశాలలో బీహెచ్ ఎం ఎస్ కోర్సును , మరియు కర్నూలులోని అమీలియా హాస్పిటల్ లో సీసీఎం క్రిటికల్ కేర్ మెడిసిన్ కోర్సులను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. నా కుమార్తె కుమారుడు లను నూతన డాక్టర్లుగా ప్రజలకు సేవ చేయడానికి మీ ముందుకు పంపిస్తున్నానని వారిని మీరందరూ ఆదరించాలని పేరుపేరునా అందరినీ కోరారు.

ఈ కాలంలో ఆడపిల్లలకు చదువు ఎందుకు అని చదుకొని ఎవరిని ఉద్ధరిస్తుంది అని, పెళ్లి చేసి అత్తారింటికి పంపే ఈ రోజుల్లో,మా ఇద్దరు పిల్లలకు మేము ఎంతో కష్టపడి మేము తినొ తినకనో, మా రెక్కలు ముక్కలు అయ్యేలా పిల్లలకు చదివిస్తే చాలు అని చెప్పి, చదువులకు ఎంత ఖర్చు అయినా కానీ అని అప్పులు చేసి చదివించాము. ఒక దీపం ఒక గదికి మాత్రమే వెలుగును ఇస్తుంది. కానీ చదువుల దీపం, ఒక కుటుంబాన్ని చదువుల వల్ల, రూపు రేఖలే మారుస్తాయి. మనము ఏదైనా మన పిల్లలకు ఇప్పుడు జెనరేషన్ లో ఆస్తి, ఏమైనా ఉంది. అంటే అది ఒక చదువే అని కుమార్తె మమత నాన్న రాజు డాక్టర్ చెప్పడం.జరిగింది ఇప్పుడు మా అమ్మాయి మమత కష్టపడి చదువు కొని నూతన డాక్టర్లు గా పట్టాలు పొందిన మద్దూరు మమత రాజేష్ లకు మంచి చదువులు చదువుకుంటే ఇంతకన్నా ఇంకేమి కావాలి ఏ తండ్రీ కైనా. పిల్లలు ఉన్నత చదువులు చదువు తుంటే, ఇంకా చదివించాలి,అనిపిస్తుంది. కాబట్టి మా అమ్మాయి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను కూడ చాలా తేలికగా ఎక్కోచ్చు అని, అంతేకాకుండా చదువును కష్టపడకుండా ఇష్టంతో చదవాలి. అని మా అమ్మాయి నిరూపించింది. ఒక ఆడ పిల్ల తండ్రి గా ఆవేదన వ్యక్తం చేశారు. కూతురు ఇంతటి ఘనత కీర్తి,తెచ్చిపెట్టిన అంతేకాకుండా కూతురు ఇలా పేరు త్యావడం చాలా గర్వకారణం అని,మా లాంటి కూతురు ప్రతి ఒక్కరి ఇంట్లో ఇలా మేధస్సు కలిగి ఉండాలని, ఇప్పుడు ఉన్న సమాజంలో ఆడపిల్లలు చాలా జాగ్రత్త ఉండాలని చెడు ఆలోచనలకూ వెళ్లకుండా మన తల్లీ తండ్రులకు, మనము పుట్టిన ఊరికి జిల్లాకు మంచి డాక్టర్ గా సేవలను అందించాలని పేరు తీసుకొని రావాలని కోరారు.

### డాక్టర్ మమత మాట్లాడుతూ.....

నేను ఇంత వరకు చదివాను అంటే, నాకు మా అమ్మ , నాన్న సహకారం ఎంతో ఉన్నది .మా నాన్నకు కు, ప్రత్యేకంగా నేను ఋణ పడి ఉంటానని అందరితో గర్వంగా చెప్పుకుంటానన్నారు. అంతేకాకుండా,. నేను డాక్టర్ పట్టా పొందినందుకు నా ఆనందానికి అవధులు లేవు. . నాకు చదువు చెప్పిన ప్రొఫెసర్లకు నా పై అధికారులకు యూనివర్సిటీలో సహాయ, సహకారాలు, అందించిన వారికి నా తరుపున ప్రత్యక కృతజ్ఞతలు ఈ డాక్టర్ పట్టా వలన నాకు ఇంకా వైద్య వృత్తి లో చాలా సేవలను నేర్చుకొని ఇంకా ఉన్నత శిఖరాలను ఎదగాలనిదేవుడు దీవెనలు మరియు మా తల్లీ తండ్రులు ఆశీస్సులు నాకు ఉండాలని తెలియజేస్తున్నాను.

# యూరియా పంపిణీలో డిజిటల్ విప్లవం

**మొబైల్ బుకింగ్ యాప్‌తో క్యూలకు చెక్ రైతులకు సమయానికి ఎరువుల సరఫరా, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి**





**నేటి సాక్షి గజ్వేల్:** రైతులకు అవసరమైన మేరకు, సమయానికి యూరియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తెలంగాణ మొబైల్ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్' విజయవంతంగా అమలవుతోందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి తెలిపారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఐఓసీ ఏడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, క్రమబద్ధత తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో యూరియా కోసం డీలర్ కేంద్రాల వద్ద రైతులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వచ్చేదని గుర్తుచేశారు. స్టాక్ వివరాలపై స్పష్టత లేక పలుమార్లు దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడేవని తెలిపారు. కొంతమంది అధికంగా కొనుగోలు చేసి నిల్వలు దాచిపెట్టడం, బ్లాక్ మార్కెటింగ్ వంటి సమస్యలు కూడా తలెత్తేవని చెప్పారు. ప్రస్తుతం అమల్లో ఉన్న మొబైల్ యాప్ ద్వారా రైతులు తమ ప్రాంతంలో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను రియల్ టైమ్‌లో తెలుసుకుని, అవసరమైన పరిమాణాన్ని ముందుగానే బుక్ చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. బుకింగ్ నిర్ధారణ సందేశం వచ్చిన తర్వాత మాత్రమే డీలర్ వద్దకు వెళ్లే విధానం అమల్లో ఉండటంతో క్యూల సమస్య గణనీయంగా తగ్గిందన్నారు. రైతుల సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు అనవసర రద్దీ నివారించబడుతోందని పేర్కొన్నారు. పట్టాదారు పాస్‌బుక్ వివరాలు, సాగులో ఉన్న భూమి విస్తీర్ణం, వేసిన పంట, వ్యవసాయ నిపుణుల సిఫారసులను ఆధారంగా చేసుకుని ఎరువుల పరిమాణాన్ని నిర్ణయిస్తున్నామని స్వరూప రాణి తెలిపారు. పంట దశలను బట్టి విడతల వారీగా ఎరువులు విడుదల చేస్తున్నామని చెప్పారు. దీంతో సమతుల్య పోషక వినియోగం సాధ్యమై దిగుబడులు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ఈ యాప్ అమలు తర్వాత ఎరువుల పంపిణీలో స్పష్టత, పారదర్శకత పెరిగిందని, రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోందని జిల్లా వ్యవసాయ అధికారి వెల్లడించారు. భవిష్యత్తులో ఇతర ఎరువుల పంపిణీ వ్యవస్థలను కూడా డిజిటల్ విధానంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని తెలిపారు. డిజిటల్ విధానంతో యూరియా పంపిణీలో కొత్త దిశ ప్రారంభమైందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బాబు నాయక్ మండల వ్యవసాయ అధికారి నాగరాజు తో పాటు రైతులు పాల్గొన్నారు.

# 'మీ సేవ' ఆపరేటర్లకు సదరం

**యూడీఐడీపై అవగాహన కార్యక్రమం**



**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లాలోని 'మీ సేవ' కేంద్రాల ఆపరేటర్లకు సదరం/యూనిక్ డిసేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) వెబ్‌సైట్ ద్వారా వికలాంగత్వ ధృవీకరణ ప్రక్రియ, కొత్తగా చేర్చిన 21 రకాల కేటగిరీల నమోదు, స్లాట్ బుకింగ్ విధానం తదితర అంశాలపై ఒక రోజు అవగాహన కార్యక్రమం జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 'మీ సేవ' ఆపరేటర్లు హాజరయ్యారు. సదరం వెబ్‌సైట్‌లో వికలాంగత్వ ధృవీకరణ కోసం 'మీ సేవ' కేంద్రాలలో కొత్తగా నమోదు చేసిన 21 రకాల కేటగిరీల వివరాలు, దరఖాస్తు విధానం, స్లాట్ బుకింగ్ చేసుకునే విధానంపై అధికారుల ద్వారా సమగ్రంగా వివరించారు. తాత్కాలిక ధృవపత్రం పొందిన దివ్యాంగులు తిరిగి పరీక్ష కోసం స్లాట్ బుకింగ్ చేసుకునే విధానం (రీ-అసెస్‌మెంట్ - తాత్కాలిక ధృవపత్రం స్లాట్ బుకింగ్) గురించి కూడా సూచనలు ఇచ్చారు. దివ్యాంగులకు యూనిక్ డిసేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డు జారీకి నిర్వహించే సదరం శిబిరాల గురించి, శిబిరాల్లో పాటించాల్సిన విధివిధానాలు, అవసరమైన పత్రాల సమర్పణపై ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. అలాగే పేరు, జనన తేది, ఆధార్ నవీకరణ, ఈ-కేవైసీ (ఎలక్ట్రానిక్ కస్టమర్ ధృవీకరణ విధానం - ప్రమాణిత కార్యాచరణ ప్రక్రియ) చేసే విధానాన్ని వివరించారు. సదరం సంబంధిత గ్రీవెన్స్ (ఫిర్యాదు) సవరణలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానంపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. దరఖాస్తుదారులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సదరం విభాగం అధికారులు జూమ్ ద్వారా పాల్గొని, ఆపరేటర్లకు సూచనలు, సలహాలు అందించారు. ప్రధాన అతిథులుగా గౌరవ అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పరిపాలన అధికారి, నివాస వైద్య అధికారి, ఎలక్ట్రానిక్ డేటా మేనేజర్, పరిపాలన సహాయకుడు హాజరయ్యారు. సదరం విభాగం డేటా ఎంట్రీ ఆపరేటర్లు కుమార్, మనోజ్ పాల్గొన్నారు.జిల్లాలో దివ్యాంగులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించేందుకు 'మీ సేవ' ఆపరేటర్లు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

## కళాకారులు.



క్షణం క్షణం జారిపోతున్న ఇసుక రేణువులా
కనుమరుగై పోతున్నారు జానపద కళాకారులు.!
పల్లె జీవనం నుంచి పుట్టుకొచ్చిన జానపద కళలెన్నో
ఆధునిక వినోద సాధనాల వల్ల ఆదరణ తగ్గి
కనుమరుగై పోతున్నారు జానపద కళాకారులు.!
జానెడు పొట్ట నింపుకోవడానికి
పడరాని పాట్లు పడుతున్న
మోసం నేర్వని అమాయకులు..
గుండెల్లో బాధలను దిగమింగుకుని
కట్టలు తెంచుకొని వస్తున్న కన్నీళ్లును
కనురెప్పల మాటున దాచుకొని
ప్రాచీన కళారూపాలను కాపాడుకుంటున్న
మోసం నేర్వని అమాయకులు..
నా బిడ్డలకు శుభాకాంక్షలు, సన్మానాలు అక్కర్లేదు
బతుకు దెరువు చూపించండి చాలు
అంటోంది కళామాతల్లి..
ఓ పాలకుల్లారా అధికారుల్లారా
సంస్కృతి సాంప్రదాయాలకు వెన్నెముకైన
కళాకారుల బతుకులు చీకటి కమ్ముకుంటున్నాయి
వెలుగు జ్యోతి వెలిగించ మంటోంది కళామాతల్లి.!!
రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డెరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం.
చరవాణి 9347042218

# అకాల వర్షాలతో మొక్కజొన్న, మామిడి పంటలకు తీవ్ర నష్టం

## నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

- జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్





**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లాలో కురిసిన అకాల వర్షాలతో పలు మండలాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రాయికల్ మండలం రామోజీపేట గ్రామంతో పాటు జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో నష్టపోయిన పంటలను జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. రాయికల్ మండలం రామోజీపేట గ్రామంలో మొక్కజొన్న పంటలు నేలకూలగా, మామిడి తోటల్లో పండ్లు రాలిపోయి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. అలాగే చల్గల్ గ్రామానికి చెందిన రైతులు రాజేందర్, వెంకటస్వామి గార్ల మొక్కజొన్న పంటలు కూడా వర్షాల కారణంగా దెబ్బతిన్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికే అకాల వర్షాలు నష్టం కలిగించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ, నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందజేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం, ఎరువులు, 24 గంటల కరెంటు సకాలంలో అందించడంలో విఫలమైందని విమర్శించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసింది" అని వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. రైతుబంధు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు బర్కాం మల్లేష్, ఆనందరావు, కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, మాజీ సర్పంచ్ ఎల్ల రాజన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి శ్రీను, వార్డు మెంబర్ బొల్లారం ముత్యం, బాలే చందు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయశ్రీ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట గంగరాజం, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, యూత్ అధ్యక్షుడు బడుగు గోపాల్, కుంట వెంకన్న, చింతలపల్లి దేవన్న, దాసరి నరసయ్య, అల్లం నాగస్వామి, ఓగులపు రాజేందర్, చిన్న కోల నరేష్, బీఆర్ఎస్ నాయకులు రామపతి రావు, రాజేందర్ గౌడ్, ప్రశాంత్ రావు, సత్యం గౌడ్, గంగారం లక్ష్మణ్, కన్నాక మహేందర్, గడ్డం మల్లారెడ్డి, నరేష్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.


# కుటుంబ కలహాల వలన రైతు ఉరి వేసుకుని హాత్మహత్య



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల,( సుధాకర్ గౌడ్):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డి గూడ గ్రామంలో మద్దూరి సత్తయ్య (46) అనే వ్యక్తి పొలం దగ్గర చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు గల కారణాలు కుటుంబ కలహా లనే తెలుస్తుంది. తనకు తోడబుట్టిన తన అక్క వాళ్ళు తమ ఆస్తిలో వాట కావాలని భూమిపై కేసు వేసి సతాయిస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి బాగా టెన్షన్ గా ఉందని తన కుటుంబ సభ్యులతో తెలిపినట్లు తన భార్య తెలిపారు. తనకు ఒక బాబు, ఒక పాప ఉన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితమే పెదపాప ఇంట్లో ఉరివేసుకొని చనిపోయింది. ఈ విషయంలో మనస్థాపానికి గురైన సత్తయ్య పొలం దగ్గరికి వెళ్లి వేపచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పొలంలో మేకలు మేపడానికి వెళ్లిన వ్యక్తి గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం కాసింపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ. కాసింపేట గ్రామంలో. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. తరువాత రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాసింపేటగ్రామానికి అంబులెన్స్ సొంత ఖర్చుల తోటి అందించిన ఆడేపు రాజును మరియు వైకుంఠ రథాన్ని గ్రామానికి అందించిన ఉపసర్పంచ్ అయిలయ్య ను అభినందించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు పేదలకు త్వరగా అందుతున్నాయని. తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ కర్నే చంద్రయ్య. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి. బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పులి కృష్ణ. మండల తాసిల్దార్ కనకయ్య ఎంపీడీవో . శ్రీనివాస్ రెడ్డి. ఏవో కిరణ్ మై. ఉప సర్పంచ్ ఐలయ్య. చో క్కరావుపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి, చాకలివాని పల్లి ఉపసర్పంచ్ కూన సంతోష్, పాకాల పరశురాం, బూర వెంకటేశ్వర్లు, బుర్ర మల్లేశం గౌడ్, చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్,వెదిరి విజేందర్,వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి సర్పంచులు ఉప సర్పంచులు. కాసింపేట గ్రామస్తులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి తొగుట.. (వడ్డే నరసింహులు):** తొగుట మండలంలోని RR గెస్ట్ హౌస్ లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా శాలువతో సన్మానం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దుబ్బాక నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి ~వీజ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సర్పంచ్లు ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, సర్పంచ్లు చిక్కుడు మస్టి కళావతి స్వామి, ఫిషర్మెన్ రేపాక తిరుపతి,ఆత్మ కమిటీ డైరెక్టర్లు సంతోష్,ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందా సత్తయ్య,సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,పంది రాజు,బండారు రమేష్ గౌడ్,భరత్ తేజ,తదితరులు పాల్గొన్నారు.....

# సిద్దిపేట నుంచి హైదరాబాద్‌కు బస్సులను నడపాలి



**నేటి సాక్షి తొగుట..( వడ్డే నరసింహులు):** గ్రామం తుక్కాపూర్ బోయిని బాలరాజు ముదిరాజ్ మాజీ వార్డ్ మెంబర్ సిద్ధిపేట నుండి మొదలుకొని ఎసానుపల్లి, తడకపల్లి, మెట్టు, ఎల్లారెడ్డిపేట, తుక్కాపూర్, తొగుట, రాంపూర్, చందాపూర్, కొలుగూరు, పిడిచెడు, గజ్వేల్ మీద నుండి హైదరాబాద్ కు సిద్ధిపేట డిపో నుండి బస్సులను నడపాలని తొగుట మండలంలోని గ్రామ ప్రజలు చాలా రోజుల నుండి ఎదురుచూస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి పథకాలలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యవంతంగా, విజయవంతంగా నడుస్తున్న కానీ మా తొగుట మండల గ్రామాల ప్రజలకు ఇలాంటి ప్రయోజనం లేకుండా పోయింది ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి రెండు సంవత్సరాలకు పైన గడుస్తున్నా పేదింటి ఆడపడుచులకు బస్సు ప్రయాణం చేసే భాగ్యం లేకుండా పోయింది కావున ఈ రూట్లో బస్సులు సిద్దిపేట టు హైదరాబాద్ బస్సులను వేసి నడపాలని మహిళలు కోరుతున్నారు వేరే రూటులో ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు నడుస్తుంది కానీ సిద్దిపేట నుండి ఇప్పటివరకు వరకు తొగుట ఏరియా నుండి హైదరాబాద్ కు బస్సులు నడవకపోవడం చాలా దురదృష్టకరం రోడ్లు బాగా ఉన్న పట్టించుకునే నాయకులు దీనిని మీద దృష్టి పేడతలేరు సిద్దిపేట నుండి వివిధ గ్రామాలకు ప్రతిరోజు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, ప్రజలు, విద్యార్థులు బస్సుల సౌకర్యం లేనందున ఇబ్బందులకు గురవుతున్నారు కావున ప్రజాప్రతినిధులు అలాగే మన మండల అధికారులు,కానీ మన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లి అలాగే ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తారని మన శాసనసభ్యులు దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారిని, మన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారిని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గారు చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిని వివిధ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచులు, యువ నాయకులు ఈ సమస్యపై వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తారని తొగుట మండల వివిధ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు...

# విలేకరిపై ఫోన్ బెదిరింపులు

## పత్రికా స్వేచ్ఛపై మచ్చగా ఘటన

**నేటి సాక్షి, మేడిపల్లి-భీమారం:** విధి నిర్వహణలో ఉన్న పత్రికా విలేకరిపై ఫోన్ ద్వారా అసభ్య పదజాలంతో దూషించి, బెదిరింపులకు పాల్పడిన ఘటన మేడిపల్లి మండలంలో కలకలం రేపింది. ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు జరగడం పత్రికా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడిగా ప్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.భీమారం మండలానికి చెందిన వార్త దినపత్రిక విలేకరి అందే అశోక్ తన విధి నిర్వహణలో భాగంగా స్థానిక సమస్యలు, ప్రజా ప్రయోజన అంశాలను సేకరించి ప్రచురిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మన్నెగూడెం గ్రామానికి చెందిన శంభోజి మహేందర్ ప్రస్తుతం విదేశాలలో నివసిస్తూ తనకు సంబంధించిన వార్త ప్రచురితం కాలేదనే ఆగ్రహంతో జనవరి 15న అశోక్‌కు ఫోన్ చేసి తీవ్ర అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది.

### పత్రికా స్వేచ్ఛకు విరుద్ధం

భారత రాజ్యాంగం ప్రతీ వ్యక్తికి భావప్రకటన స్వేచ్ఛ కల్పించబడింది. అదే పత్రికా స్వేచ్ఛకు పునాది. వార్త ప్రచురణ అనేది సంపాదకీయ విధానం ఆధారంగా నిర్ణయించబడే విషయం. అది వ్యక్తిగత అభిరుచులకు లోబడి ఉండదు. ఒక వార్త ప్రచురితం కాలేదనే కారణంతో జర్నలిస్టును దూషించడం, బెదిరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, జర్నలిస్టులపై సామాజిక మాధ్యమాలు, ఫోన్ కాల్స్, ప్రత్యక్ష బెదిరింపుల ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదు, మీడియా వృత్తిపై ప్రభావం చూపించే ప్రమాదకర ధోరణి అని మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.

### పోలీసులకు ఫిర్యాదు

ఈ ఘటనపై ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి కి ఫిర్యాదు అందజేశారు. విలేకరులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ విధులు నిర్వర్తించేందుకు భద్రత కల్పించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్ఐ ఘటనపై విచారణ జరిపి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విదేశాలలో ఉన్న వ్యక్తిపై చట్టబద్ధమైన మార్గాల్లో చర్యలు చేపట్టే అవకాశాలపై కూడా పరిశీలిస్తామని వెల్లడించారు.

- చట్టపరమైన చర్యలకు మేడిపల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ డిమాండ్

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభమని, దాని స్వతంత్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎ. దయాకర్, ఉపాధ్యక్షులు ఎం. ఆంజనేయులు, ఎన్. ప్రవీణ్ రావు, ప్రధాన కార్యదర్శి డి. ప్రేమ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎండి రహీం, గౌరవ అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీపతి, గౌరవ సలహాదారు ఎండి.రఫి, సిహెచ్. వజ్ర లింగం,జె గంగనర్సయ్య, పి. రమేష్, డి. అనిల్,ఎ. చిరంజీవి, ఎం. ప్రకాష్, కె. వేణు, పి.సాయి, తదితరులు పాల్గొన్నారు.


# కోళ్ళ పై విష ప్రయోగం, సుమారు ఇరవై కోళ్ళు మృతి

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** కోళ్ల పై విష ప్రయోగం చేయడంతో దాదాపు 20 కోళ్లు మృతి చెంది రూ 20 వేల వరకు నష్టం వాటిలినట్లు బాధ్యత రైతు తెలిపాడు ఆయన కథనం మేరకు... మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల కుళ్ళాయి వెంకట్రమణ నాటు కోళ్లను పెంచుకుంటున్నాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై ఉన్న కక్షతో కోళ్ల పై విష ప్రయోగం చేశారని వాపోయాడు ప్రస్తుత సమయంలో నాటు కోళ్ల పై పెట్టుబడులు పెట్టి చేసిన అప్పులు తీర్చుకుందాం అంటే గుర్తుతెలియని వ్యక్తులు విష ప్రయోగం చేసి మరింత అప్పుల పాలు చేశారని రైతు వెంకటరమణ వాపోయాడు



# జగిత్యాలలో సరికొత్త రాజకీయం..!!

- ఖాదీ షాప్ ఓపెనింగ్‌లో జీవన్ రెడ్డి - విద్యాసాగర్ రావు కలయిక రాజకీయ వర్గాల్లో చర్చ
- ఒత్తిళ్ల మధ్య జీవన్ రెడ్డి తర్జనభర్జన.. పార్టీ మార్పు ఊహాగానాలకు తెర





**నేటి సాక్షి , జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల పట్టణంలోని ఓ షాప్ ఓపెనింగ్ కార్యక్రమం జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీసింది. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఒకే వేదికపై కలుసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. 'రాజకీయాల్లో శాశ్వత శత్రువు, శాశ్వత మిత్రుడు ఉండడు.. రాజకీయం ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పలేం' అన్న చర్చలు ఇంటా బయట వినిపిస్తున్నాయి.

## నాలుగు దశాబ్దాల అనుబంధం.. కానీ ప్రతికూల పరిస్థితులు.!

జగిత్యాల కాంగ్రెస్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న నేతల్లో తాటిపర్తి జీవన్ రెడ్డి ఒకరు. నాలుగు దశాబ్దాలకు పైగా పార్టీతో అనుబంధం పెంచుకున్న ఆయన, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఫిరాయింపు ఎమ్మెల్యేలను ప్రోత్సహించే క్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు అధిష్టానం సాన్నిహిత్యం చూపుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో కూడా ఆయనకే ప్రాధాన్యం ఇచ్చిన తీరు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. మునిసిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ అభ్యర్థుల ఎంపికలో కూడా జీవన్ రెడ్డికి పెద్దగా ప్రాధాన్యం దక్కలేదన్న అసంతృప్తి ఆయన వర్గంలో స్పష్టంగా కనిపిస్తోంది.

## అనుచరుల్లో అసహనం.. పెరుగుతున్న ఒత్తిళ్లు.!

సొంత పార్టీలో ఎదురవుతున్న పరిస్థితులపై జీవన్ రెడ్డి అనుచరులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. నామినేటెడ్ పోస్టులు కావొచ్చు, మునిసిపల్ కౌన్సిలర్ టికెట్లు కావొచ్చు..పార్టీతో సంబంధం లేని వారికి అవకాశాలు ఇవ్వడంపై ఆయన అనుచరులు అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. అయినప్పటికీ అధిష్టానం మొగ్గ మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వైపే ఉందన్న భావన బలపడింది.మునిసిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలకు ముందు క్యాంపు రాజకీయాలు కూడా హాట్ టాపిక్ అయ్యాయి. ఈ క్రమంలో డాక్టర్ సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిని కలవగా, జీవన్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌లను భేటీ అయ్యారు. అయినప్పటికీ ఆయన ప్రతిపాదనలకు అనుకూల నిర్ణయం రాలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి.

## ఇప్పుడు పార్టీ మారాలా..? కొనసాగాలా..?

ఈ పరిణామాల నేపథ్యంలో జీవన్ రెడ్డిపై అనుచరుల ఒత్తిళ్లు పెరిగినట్టు ప్రచారం జోరందుకుంది. 'పార్టీ మారాల్సిందే.. వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి'అంటూ కొందరు అనుచరులు పదేపదే సూచిస్తున్నారన్న సమాచారం. దీంతో జీవన్ రెడ్డి పార్టీ ఫిరాయించాలా.? లేక కాంగ్రెస్‌లోనే కొనసాగాలా.? అన్న అంశంపై తర్జనభర్జన పడుతున్నట్టుగా కనిపిస్తోంది.ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీల నుంచి ఆహ్వానాలు వచ్చాయన్న ప్రచారం ఉన్నప్పటికీ అలాంటిదేమీ లేదని జీవన్ రెడ్డి స్పష్టం చేసినట్టు సమాచారం. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా 'జీవన్ రెడ్డి రావాలనుకుంటే స్వయంగా ఆహ్వానిస్తా'నని వ్యాఖ్యానించడం మరింత చర్చకు దారి తీసింది. మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా జీవన్ రెడ్డి టచ్‌లో ఉన్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

## ఇక తాడో పేడో తేల్చుకునే సమయం.?

కాంగ్రెస్ అధిష్టానంతో తాడో పేడో తేల్చుకోవాలా.? లేక భవిష్యత్తు రాజకీయాల దృష్ట్యా కొత్త మార్గం ఎంచుకోవాలా.? అన్న సందిగ్ధంలో జీవన్ రెడ్డి ఉన్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అనుచరుల నిర్ణయానికి అనుగుణంగా ముందుకు సాగితే రాష్ట్ర రాజకీయాలపై కూడా ప్రభావం ఉండే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రస్తుతం జగిత్యాల రాజకీయాల్లో జీవన్ రెడ్డి తదుపరి అడుగు ఏంటన్నదే హాట్ టాపిక్‌గా మారింది.!!

# పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ నూతన చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్. వైస్ చైర్మన్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి.







**నేటి సాక్షి , రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి,( సుధాకర్ గౌడ్):** శంకర్ పల్లి మున్సిపాలిటీ పదవి బాధ్యతలను బుధవారం చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండవ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో చేపట్టారు. వారితోపాటు 13 మంది కౌన్సిలర్లు కూడా పదవీ బాధ్యతలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ యోగేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న వార్డు అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని శంకర్ పల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని అన్నారు. కౌన్సిలర్లు ఎర్ర ఆనంద్ రావు, బి. సంధ్యారాణి అశోక్ కుమార్, గుండ గిరిజ చంద్రశేఖర్, భానూరి కృష్ణ, వన్నెపాగ ఉషా కిరణ్ విజయ్, బండ్లగూడ ప్రశాంత్, పీచరి అఖిల యాదవ్ రెడ్డి, వాకటోళ్ల గణేష్, రాజన్న వసంత మహేందర్ రెడ్డి, పైముదా బేగం, దండు రాజేశ్వర్, చాకలి అశోక్, వివిధ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్లలో 'మద్యం సేవించి వాహనం నడపవద్దు' తనిఖీలు




**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పోలీసులు బుధవారం రాత్రి ప్రత్యేకంగా 'డ్రంక్ అండ్ డ్రైవ్' (మద్యం సేవించి వాహనం నడపడం) తనిఖీలు నిర్వహించారు. కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా వాహనదారులను ఆపి, శ్వాస పరీక్ష పరికరాలతో పరీక్షించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అవసరమైన పత్రాలు లేని వాహనాలపై కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలన్నారు.'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఇలాంటి తనిఖీలు తరచుగా కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# కుమ్మెర మానవత్వానికే మచ్చ

## దళిత సీనియర్ నేత రామగిరి మల్లేష్ ఫైర్



**నేటి సాక్షి, ఎండపల్లి:** నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కుమ్మెరలో జరిగిన మల్లన్న జాతర విషాద ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఈ ఘటనపై దళిత సంఘం సీనియర్ నేత రామగిరి మల్లేష్ తీవ్రంగా స్పందించారు. రజక కుటుంబానికి చెందిన చిలికేశ్వరం గణేష్-మౌనిక దంపతులు తమ రెండు నెలల చిన్నారితో కలిసి జాతర, దైవ దర్శనానికి రాగా అక్కడున్న అగ్రకులానికి చెందిన నిర్వాహకులు కులం పేరుతో వారిని అడ్డుకుని దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. ఈ క్రమంలో పసి పాపను కాలితో తన్నడంతో తీవ్ర గాయాలపాలైన చిన్నారి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత దారుణమని మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక కుటుంబంపై దాడి కాదు, రాజ్యాంగ విలువలపై దాడి. కుల వివక్ష ఇంకా సమాజంలో బలంగా ఉన్నదనడానికి ఇది నిదర్శనం. నిరపరాధ చిన్నారి ప్రాణం తీసిన ఈ ఘటన మానవత్వానికే మచ్చ అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తగిన పరిహారం, ఒక కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు దళిత సంఘం తరపున పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించాలి.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బ్యాంకర్లు ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థిక ఎదుగుదలకు గాను సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకు లింకేజీ రుణాలుగాను నూతనంగా ఏర్పడే మహిళా సంఘాలకు వివిధ బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించాలని డిఆర్డిఏ, మెప్మా అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి శ్రావ్య, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హర్ష రఘురాం, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవి కుమార్, అడిషనల్ డిఆర్డిఓ (సేర్ఫ్) కె నరసింహులు, వివిధ బ్యాంకర్లు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన మంచిర్యాల, డిప్యూటీ మేయర్



**నేటి సాక్షి, మంచిర్యాల జిల్లా:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లుగా ఎన్నికైన ధరణి మధుకర్, సల్ల రమ్య బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు

# తిగుల్ లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు




**నేటిసాక్షి :**జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో స్పోర్ట్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని స్పోర్ట్స్ యూత్ క్లబ్ సభ్యులు బుధవారం తెలిపారు. మార్చి ఒకటిన గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన వాలీబాల్ క్రీడా కారులు తమ జట్టు పేర్లను ముందుగా ఎంట్రీ ఫిజు రూ. 300 చెల్లించి నమోదు చూసుకోవాలన్నారు. ప్రథమ బహుమతి రూ. 15.000, ద్వితీయ బహుమతి రూ. 10.000 వేలు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ లను 9701808049, 9000290512, 7893586149 సంప్రదించాలని కోరారు.

# బుయ్యారంలో గుడుంబా స్థావారాలపై దాడులు

**అక్రమ గుడుంబా తయారీ నిర్మూలనకు పోలీసుల చర్యలు**



**నేటి సాక్షి,మంచిర్యాల జిల్లా :** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ నీల్వాయి ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా సుమారు 40 మందితో కలిసి బుయ్యారం గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 20 గుడుంబా తయారీ కేంద్రాలను గుర్తించి దాడులు చేసి, సుమారు 5,000 లీటర్ల పులియబెట్టిన బెల్లం మిశ్రమం (గుడుంబా పానకం)ను ధ్వంసం చేశారు. ఈసందర్భంగా సీఐ కృష్ణ గ్రామ ప్రజలతో మాట్లాడి, అక్రమంగా గుడుంబా తయారీ మరియు విక్రయాలు చట్ట విరుద్ధమని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనవద్దని సూచించారు. గుడుంబా తయారీలో ఎవరైనా పాల్గొంటే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు సమర్పించాలి

**మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి**



**నేటి సాక్షి, తిరుమలాయపాలెం, (రుద్రరాజు):** తిరుమలాయపాలెం మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద తిరుమలాయపాలెం మండలానికి గాను సీడ్ కం ఫెర్టీ డ్రిల్ (3), కల్టివేటర్/ఎంబి ఫ్లౌ /కేజ్ వీల్ (10), పవర్ వీడర్ (1) మొక్కజొన్న వొలిచే యంత్రం(1) (మేజ్ షెల్లర్) సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 26 నుండి 28 వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది.కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు సమర్పించగలరు. చిన్న, సన్నకారు ,ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారంతో పాటు

**1) ఆధార్ కార్డు జిరాక్స్ 2) పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్**

3) ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (RC) – వ్యవసాయ అవసరాల నిమిత్తం జారీచేయబడినది. **అర్హత:** లక్ష పైబడి ధర ఉన్న పరికరాలకు కనీసం ఎకరం వ్యవసాయ భూమి ఖచ్చితంగా ఉండవలెను. లక్ష లోపు ఉన్న పరికరాలకు ఉన్న ఎకరం లోపు ఉన్న దరఖాస్తు చేసుకోవచ్చు. రైతు యొక్క పాస్ పోర్ట్ ఫోటోలు(2) లతో సంప్రదించగలరు. పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి నీ సంప్రదించాలని కోరారు

# ఉపసర్పంచ్ కుంభం యమున పదవికి రాజీనామా



**నేటి సాక్షి,తిరుమలాయపాలెం,(రుద్రరాజు):** తిరుమలాయపాలెం మండలంలో ఎంతో ప్రతిష్టాత్మంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎంతో కష్టనష్టాలను ఎదుర్కొని గెలుపొందిగా మండల పరిధిలోని తిప్పారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుదీరి రెండు మాసాలు కావస్తున్న తరుణంలో తిప్పారెడ్డిగూడెంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుంభం ఉపేందర్ 23 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా తిప్పారెడ్డిగూడెం గ్రామంలో మొత్తం 733 మంది ఓటర్లు ఉండగా మొత్తం ఎనిమిది వార్డులలో ఆర్ వార్డులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు కైవసం చేసుకోగా రెండు వార్డులు ఇతరులు సొంతం చేసుకున్నారు. దీనిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుంభం ఉపేందర్ భార్య కుంభం యమున ను ఉపసర్పంచ్ గా ఎన్నుకోవడంతో సర్పంచ్ ఉపసర్పంచ్ భార్యాభర్తలు కావడం గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో కొంత సమస్యలు రావడంతో పాలకవర్గం నిర్ణయం మేరకు ఆమె ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేసింది త్వరలో నూతన ఉప సర్పంచ్ అభ్యర్థిని తీర్మానం చేసి ఎంపీడీవోకి అందిస్తామని పాలకవర్గం తెలిపారు. ఉప సర్పంచ్ కుంభం యమున ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ కు రాజీనామా పత్రాన్ని అందించారు. ఉప సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టి సుమారు రెండు నెలల రోజుల సమయంలో ఆమెకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సామాజిక న్యాయం ముసుగులో స్వార్థ రాజకీయం

## నీలం మధుపై మండిపాటు

- **బీసీ పేరుతో బూటకపు రాజకీయాలు ఆడితే ఊరుకోం - నీలం మధుపై గజ్వేల్ ముదిరాజ్ నేతల విరుచుకుపాటు**



**నేటి సాక్షి గజ్వేల్:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రాజకీయాలు మరోసారి రగిలాయి. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీల మధ్య పరస్పర అవగాహనతో నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, పార్టీ ఆదేశాలకు కట్టుబడి భారతీయ జనతా పార్టీ తరఫున మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు బీసీ అభ్యర్థికి మద్దతు ఇచ్చిన విషయాన్ని వక్రీకరిస్తూ నీలం మధు ముదిరాజ్ విష ప్రచారం చేస్తున్నాడని బీజేపీ ముదిరాజ్ నేతలు మండిపడ్డారు. ప్రజ్ఞాపూర్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఎంపీ ఎన్నికల్లో ఓటమి అక్కసు, మున్సిపల్ చైర్మన్ పదవి దక్కలేదనే నిరాశ - ఇవే నీలం మధు చేస్తున్న ఆరోపణల అసలు కారణాలు" అని తీవ్రంగా విమర్శించారు. బీసీ ద్రోహి అంటూ రఘునందన్ రావుపై ముద్ర వేయడం రాజకీయ నీచత్వానికి పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలో పదవులు, లాభాలు అనుభవించి, పరిస్థితులు మారుతాయని గ్రహించి టికెట్ రాకపోవడంతో బయటకు వచ్చి మరో పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి ఇప్పుడు బీసీ పరిరక్షకుడిగా మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. "ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇద్దరు బీసీ అభ్యర్థులు పోటీ చేసినప్పుడు నీకు బీసీలు గుర్తుకు రాలేదా? అప్పుడే ఏదో ఒక బీసీకి మద్దతు ఇచ్చి గెలిపించలేదేంటి? ఇప్పుడు ఓటు వేయలేదని ఎంపీని బీసీ ద్రోహిగా ముద్ర వేయడం నీ రాజకీయ ద్వంద్వ వైఖరి కాదా?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. టీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా పార్టీలు మారకుండా ప్రజల్లోనే ఉండి, వరుస ఓటముల తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా పోరాడి ఎమ్మెల్యేగా, ఆపై ఎంపీగా గెలిచిన నాయకుడు మాధవనేని రఘునందన్ రావు అని కొనియాడారు. అధికార పార్టీ వైపు పరుగులు తీయకుండా బీసీలకు, ముఖ్యంగా ముదిరాజ్‌లకు గౌరవ స్థానాలు కల్పించారని తెలిపారు. సిద్దిపేట జిల్లా అధ్యక్ష పదవి ముదిరాజ్ నాయకుడికి ఇవ్వడం, మండల స్థాయిలో పదవులు కేటాయించడం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ఆరుగురు ముదిరాజ్ అభ్యర్థులకు బీఫామ్ ఇవ్వడం - ఇవన్నీ ఎంపీ బీసీల పక్షపాతాన్ని నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు. "నువ్వేమీ ముదిరాజ్ సమాజానికి ఏకైక ప్రతినిధి కావు. నీ వెనక ఎవరు ఉన్నారో, ఎవరెవరి ప్రోత్సాహంతో ఈ కుల రాజకీయం చేస్తున్నావో ప్రజలకు తెలుసు" అంటూ నీలం మధుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు, కుల రెచ్చగొట్టింపులు ఆపకపోతే ముదిరాజ్ సమాజం ఐక్యంగా బలమైన రాజకీయ సమాధానం ఇస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ నాయకులునాగులు ముదిరాజ్ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రొట్టెల దాసు, కదుల్ల ఎల్లేశం, దేవేందర్, రొట్టెల కృష్ణ, మంగళపల్లి సత్యనారాయణ, తలారి రాజు కదుల వెంకటయ్య బీజేపీ స్థానిక ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాన్ని చేపట్టాలి




**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం మరియా పూర్ గ్రామం నందు భారతీయ నూనే గింజల పరిశోధన సంస్థ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుసుమ పంట పై క్షేత్ర దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుసుమ పంట సాగు రైతులకు లాభదాయకమైనా ప్రత్యామ్నాయ పంటగావేయాలని ,కుసుమ పంట వల్ల అదిక దిగుబడి వస్తుందని , జిల్లా లో రెండు లక్షల 26 వేల ఎకరాలలో కుసుమ పంట పందిస్తున్నారని రాష్ట్రం లో రెండవ స్తానం లో ఉందని, ఉత్పత్తి, ఉత్పాదకత బాగా ఉండే పంటలను పండించుకుంటే దిగుబడి బాగా వస్తుందని అన్నారు. ఎక్కువ వ్యవసాయం పై రైతులు ఆదార పడి ఉన్నారని, వ్యవసాయం టెక్నికల్ సబ్జెక్ట్ గా ఉంటుంది, అందరికి స్మార్ట్ ఫోన్ ఉంటుంది దాని ద్వార వ్యవసాయంలో సాంకేతిక పద్దతులను పాట్టించాలన్నారు. రైతులు అందరు అదిక దిగుబడి కలిగే పంటలపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలన్నారు. రైతులు పంటలు పండించే విషయములో పంట మార్పులు చేయాలి, గ్రామా స్తా యీ నుండి దేశ స్తా యీ వరకు వ్యవసాయ అభివృది జరుగుతుందన్నారు. శాస్త్రవేత్తలు కుసుమ పంటలో మెరుగైన విత్తన రకాలు, ఎరువుల నిర్వహణ, పురుగులు వ్యాధుల నియంత్రణ, నీటి వినియోగ సమర్థత వంటి అంశాలపై వివరించారు.

వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ఆదాయ భద్రత కల్పించే ముఖ్యమైన నూనెగింజల పంటగా కుసుమ (ఝటశ్రీశీషవతీ) నిలుస్తోంది. తక్కువ నీటితో సాగు చేయగలగడం, ఎండలకు తట్టుకునే స్వభావం కలిగి ఉండడం వల్ల కుసుమ పంట వర్షాధార ప్రాంతాల్లో విశేషంగా అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రత్యేకంగా, అధిక దిగుబడి సాధనకు సిఫార్సు చేసిన విత్తన రకాలు, సమయానుకూల విత్తనం, సమగ్ర పురుగు నిర్వహణ (ఐపీఎం ) పద్ధతులు అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమములో భారతీయ నూనే గింజల పరిశోధన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కే మాతూర్, , ఆత్మ చైర్మెన్ శ్రీనివాష్ రెడ్డి, సైంటిస్టు లు డాక్టర్ లు జవహర్, సతీష్ , సురేష్, తహసిల్దార్ విజయ కుమార్, సర్పంచు పద్మ , రైతులు, గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి పునర్విక వైద్యం కోసం పిఎం సహాయ నిధి

**రూ. 50 లక్షలు మంజూరు చేయించా..నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**




**నేటి సాక్షి నంద్యాల :** నంద్యాల పట్టణం బొమ్మల సత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ కార్యాలయంలో ఇటీవల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిర్వహించిన ప్రజా దర్బార్‌లో చిన్నారి పునర్విక తల్లితండ్రులు తమ కుమార్తె అరుదైన వ్యాధితో బాధపడుతుందని, వైద్యం కోసం సహాయం కోరుతూ నా దృష్టికి తీసుకువచ్చారనీ. వారి ఆవేదనను విని వెంటనే స్పందించి, పునర్వికకు అవసరమైన వైద్య సహాయం తప్పకుండా అందిస్తామని భరోసా ఇచ్చాననీ, నా ప్రయత్నాల ఫలితంగా పునర్విక చికిత్స కోసం ప్రధాని సహాయ నిధి (ాీ =వశ్రీఅవట ఖీబఅ) నుంచి రూ.50 లక్షల ఆర్థిక సహాయం మంజూరైందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం అన్నారు. ఇది పునర్విక కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చే విషయమని, ఈ సహాయం సాధ్యమయ్యేలా సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా కేంద్ర వైద్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని.ప్రజల ఆరోగ్యం నా మొదటి బాధ్యత అంటూ చిన్నారి పునర్విక త్వరగా కోలుకుని ఆరోగ్యంగా జీవించాలనే ఆకాంక్షతో, ఆమె కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు.

# జీవో నెం.25 రద్దు చేయాలి - ఉపాధ్యాయుల బ్లాక్ బ్యాడ్జ్ నిరసన




**నేటి సాక్షి గజ్వేల్,:**రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.25ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో బ్లాక్ బ్యాడ్జ్‌లు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విధానాల వల్ల పాఠశాలల్లో బోధన వ్యవస్థ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. అలాగే ఉన్నత పాఠశాలల్లో ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించి విద్యా ప్రమాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు. ఇక 2008 డీఎస్సీ ద్వారా కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించబడిన ఉపాధ్యాయులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షల డ్యూటీలకు పాఠశాల ఉపాధ్యాయులను కేటాయించవద్దని, బోధన కార్యక్రమాలు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలంటే ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీటీఫ్ గజ్వేల్ శాఖ అధ్యక్షులు తాళ్ల నాగరాజు, నాయకులు వేణుగోపాల్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో నెం.25ను రద్దు చేసి ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని వారు కోరారు.

# ఆది శీనన్న ఇందిరమ్మ ఇండ్ల నజరానా అందజేత




**నేటి సాక్షి-మేడిపల్లి :**మేడిపల్లి మండలం విలయతాబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నజరానా రెండవ బహుమతి తోకల లతిక –శేఖర్ కి వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగోని రాజా గౌడ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, విలయతాబాద్ సర్పంచ్ వేముల లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, శ్రీపతి దామోదర్, దాసరి శంకర్, మేదరి లాజర్, అంకం ప్రభాకర్, గంగాధర్ గౌడ్, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# UAE JOBS 2026 - Earn 1.2 lakhs & More

noon FOOD | talabat | careem | keeta | amazon

*Hurry up!!! Exciting Opportunity for Indian Freshers*

# BIKE RIDERS

## Sal: 1,25,000/- Approx

*"The more you work hard, The more you earn"*



## AED 4500 - 6000

**SALARY + COMMISSION + INCENTIVES + TIPS**

**Walk-In Interview on 26th Febuary 2026 - Thursday**





- *Earning Potential 1,50,000/-*
- *International 2 WHEELER License*
- *Visa Sponsorship, 2years & Renewable*
- *Helmet, Sim card & Safety Kit*
- *Accommodation until License*
- *Medical, Car Insurance & Maintenance*

**AGE Limit 21 - 45**

**APPLY NOW : 7730077740 / 7730077750**

## THE JOB EXPO INDIA

"We are your source of Livelihood - Hum apke rozgaar ka zariya hai"




WhatsApp 7730047770 Call 7730017778

Address: #504, S.G.M Mall, Above HDFC Bank, OPP Pillar NO. 14, Mehdipatnam , Hyderabad

'THE JOB EXPO INDIA PROVIDE Guidance to unemplyed indians & assistance to INDIA GOVERNMENT LICENCE HOLDERS.

# వెలిగొండ పూర్తి కాకుండానే జగన్ రిబ్బన్ కట్



- పనులు పూర్తయ్యాయని దొంగమాటలతో మోసం
- వెలిగొండ పూర్తి చేసి రైతుల కష్టాలు తీరుస్తా
- పనిచేసే ప్రభుత్వాని అండగా ఉండాలి
- ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా చేశా
- వెలిగొండ ప్రాజెక్టు పనులు పరిశీలించిన చంద్రబాబు

**మార్కాపురం, ఫిబ్రవరి 25:** జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. బుధవారం మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నా నని, అలాగే మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. బుధవారం దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కెనాల్‌లో సీఎం చంద్రబాబు తిరిగారు. స్థానికంగా ఏఏ పంటలు పండిస్తున్నారో అన్నదాతలని అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ పనుల గురించి అధికారులతో చర్చించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిలో వేగం పెంచాలని మార్గనిర్దేశర చేశారు. లలాగే, వెలిగొండ రెండో టన్నెల్‌లో పని చేస్తున్న ఇంజనీర్స్‌తో లైవ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టన్నెల్‌లో లైనింగ్ పనులని లైవ్‌లో పరిశీలించారు. జూన్ 15వ తేదీ నాటికి టన్నెల్‌లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తానని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రతి సోమవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంచి చేసిన వారికి అండగా ఉంటేనే మీ జీవితాలు మారతాయి. ప్రతి విషయంలో మీకు అండగా చంద్రన్న ఉంటాడు. మార్కాపురం జిల్లాను ఉద్యానవనంగా తయారు చేస్తాం. పండ్లతోటల వల్ల రైతుల ఆదాయం బాగా పెరుగుతుంది. గతేడాది హంద్రీనీవా ప్రాజెక్టుపై దృష్టి సారించా. ఈ ఏడాది వెలిగొండపై దృష్టి పెట్టానని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టుల పోరుబాట




- అక్రెడిటేషన్‌ల కోసం 'చలో మీడియా అకాడమీ'
- జీవో 252ను రద్దు చేయాలని డిమాండ్..
- గన్ పార్క్ వద్ద జర్నలిస్టు సంఘాల భారీ ర్యాలీ

**నేటి సాక్షి , హైదరాబాద్:** అర్హులైన డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం హైదరాబాద్‌లో వివిధ జర్నలిస్టు సంఘాలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించాయి. ప్రభుత్వం జారీ చేసిన జీవో 252ను రద్దు చేసి, గతంలో ఉన్న నిబంధనల ప్రకారమే అందరికీ కార్డులు జారీ చేయాలని జర్నలిస్టు నేతలు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్, టీయూడబ్ల్యూజే (143), కేబుల్ నెట్‌వర్క్, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు గన్ పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి తమ నిరసనను ప్రారంభించారు. అక్కడి నుంచి తెలంగాణ మీడియా అకాడమీ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన జర్నలిస్టులు, కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం అకాడమీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల సంఘం ప్రెసిడెంట్ బాదిని ఉపేందర్ మాట్లాడుతూ.. సవరణ జీవో 252 డెస్క్ జర్నలిస్టుల సంక్షేమాన్ని దెబ్బతీసేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టు హెల్త్ కార్డులు అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా చూడాలని, జిల్లా డెస్క్ జర్నలిస్టులకు తగిన సంఖ్యలో కార్డులు మంజూరు చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ ప్రెసిడెంట్ మామిడి సోమయ్య మాట్లాడుతూ.. పత్రికల సర్క్యులేషన్‌తో సంబంధం లేకుండా పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే (143) ట్రెజరర్ యోగానంద్, టీజేఎస్ నేత రాజారాం మాట్లాడుతూ.. ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల వివక్ష చూపడం తగదన్నారు. కార్టూనిస్టులకు, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు కూడా అక్రెడిటేషన్లు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీజేఎస్ నేతలు సత్య ప్రసాద్, రమేష్, వెంకటరమణతో పాటు పద్మ, సైదిరెడ్డి, ఇతర మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హెరిటేజ్‌కు వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఏం సంబంధం

**జగన్ చేసే ఆరోపణలకు సమాధానం చెప్పాలా**

**బొత్స దృష్టిలో గజదొంగ అంటే జగనా**

**మీడియా చాట్‌లో లోకేశ్**



**అమరావతి, ఫిబ్రవరి 25 :** బాబాయ్‌ని చంపి కత్తి తమ చేతిలో పెట్టినట్లే.. వీఎస్ఆర్ ఏవియేషన్ విషయంలో వైకాపా ఆరోపణలు ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. మీడియా ప్రతినిధులతో మంత్రి లోకేశ్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. హెరిటేజ్‌కు.. వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద వీఎస్ఆర్ ఏవియేషన్ ఫైనాన్స్ తీసుకుంది. ఆరోజు మేము అధికారంలోకి వస్తామని, మా ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని కలగన్నామా? అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని.. అది ప్రమాదానికి గురవుతుందని ఊహించామా?. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకు నేను ఎందుకు సమాధానం చెప్పాలి? క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు దీటైన సమాధానం చెబుతాం. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు అందిస్తా అని లోకేశ్ అన్నారు. చిల్లర దొంగలను పట్టుకుని గజదొంగలను వదిలేస్తున్నారన్న బొత్స వ్యాఖ్యలపై కూడా లోకేశ్ స్పందించారు. జగన్ గజ దొంగ అని బొత్స చెబుతున్నారా.. జగన్‌ను పట్టుకోవాలని చెబుతున్నారా..? అని ప్రశ్నించారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తానెందుకు సమాధానం చెప్పాలి..? అని నిలదీశారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరమున్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం తాము చెబుతామని పేర్కొన్నారు. జగన్‌ను పట్టుకోమని ఆయన చెబుతున్నారా? అని నిలదీశారు. సిట్ అధికారుల విచారణలో తేలిందంతా అదే కదా అని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో తమపై ఆరుకు పైగా కేసులు పెట్టారని.. ఫైబర్‌నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్డు, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంత్రులకు అయితే గవర్నర్.. ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీ స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదని, ఒక్క ఆధారమైన చూపారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ హయాంలో పెట్టినవన్నీ తప్పుడు కేసులేనని ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేకు ఓ యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. రెండు రోజుల పాటు వారంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్‌లో ఉండాలని సూచించారు. ఈ ఒరియేనీటేషన్‌కి ప్రిన్సిపాల్ సీఎం చంద్రబాబు అని ప్రస్తావించారు. తాము అంతా విద్యార్థులమేనని.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగే సమావేశాలు.. రాజకీయాలకు అతీతమని... ఫ్యామిలీ కాన్సెప్ట్‌లోనే ఇది జరుగుతుందని వివరించారు. ఈ భేటీలో రాజకీయ ప్రస్తావన లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పరిశీలనలో ఆడబిడ్డ నిధి పథకం

**మండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి సమాధానం**

**అమరావతి, ఫిబ్రవరి 25:** ఆడబిడ్డ నిధి పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పింఛన్ల మొత్తాన్ని పెంచిందని మంత్రి వివరించారు. వృద్ధాప్య పింఛన్లను 3 వేల నుంచి 4 వేల రూపాయలకు పెంచామని, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఖర్చు చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఏపీ శాసనమండలిలో 'ఆడబిడ్డ నిధి' పథకం అమలుపై వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నలు లేవనెత్తారు. 'ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారు.. ఇచ్చే ఉద్దేశం ఉందా' అని ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ప్రశ్నించారు. జూన్ 2024 నుంచే పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికల సమయంలో బాండ్లు ఇచ్చారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి గుర్తుచేశారు. సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. మంత్రి సమాధానం ఇస్తున్న సమయంలో సభలో వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళన చేశారు. ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారో సూటిగా చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పలు స్కీమ్‌లలో జరిగిన లోపాలను మంత్రి శ్రీనివాస్ చెబుతున్నారని తెలిపారు. చివరకు.. అధికార, విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే ఆ ప్రశ్నకు సమాధానం వచ్చినట్లుగా ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ప్రకటించారు

# దొంగతనాలకు అలవాటు పడ్డ ఉద్యోగి

**విజయవాడ, ఫిబ్రవరి 25:** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రూరల్ మండలం చిక్కుళ్లగూడెం గ్రామంలో జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడిని విజయవాడకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి అసిస్టెంట్ లైన్‌మెన్ నంద సుభాష్‌గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నంద సుభాష్ చెడు వ్యసనాలకు బానిసై నేరాలకు పాల్పడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే తిరువూరు మండలం గానుగపాడు గ్రామంలో బైక్ చోరీ చేశాడు. దొంగిలించిన బైక్‌పైనే వృద్ధురాలైన ఉప్పు అనసూర్య మెడలో 40 గ్రాముల బంగారు నాన్తాడు చైన్‌ను లాక్కెళ్లిపోయాడు. తిరువూరు సీఐ కే. గిరిబాబు నిందితుడిని లక్ష్మీపురం శివారులో అరెస్టు చేశారు. దొంగిలించిన బంగారంతో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మచిలీపట్నం పాల కేంద్రాల్లో తనిఖీలు

**మచిలీపట్నం,ఫిబ్రవరి 25:** రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన కల్తీ పాల ఘటన నేపథ్యంలో ఏపీలోని వివిధ జిల్లాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల సరఫరా కేంద్రాలు, డైరీలపై తనిఖీలు ముమ్మరం చేశారు. బుధవారం ఉదయం కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని పలు పాల కేంద్రాలపై అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సెంటర్, చిలకలపూడి ప్రాంతంలోని పాల కేంద్రాల్లోని పాలను ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు పరిశీలించారు. ఎస్.ఎస్ మిల్క్, జిల్లా పరిషత్ కృష్ణవేణి మిల్క్ డైరీ పాల కేంద్రాల నుంచి పాల శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్స్‌కు పంపించారు. కొన్ని కేంద్రాల్లో ఎమ్మార్పీ, మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ లేని, అత్యధిక కాలం ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన బాదం పాల ప్యాకెట్లను అధికారులు గుర్తించారు. రాజమహేంద్రవరం ఘటనలో కల్తీ పాలు తాగడం వల్ల పలువురు మృతి చెందగా.. మరికొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.



# 'బంగారు' కుటుంబం!



1

'పద్మ' నిలయంలో..
'రమేషు'డి వంశవృక్షపు నీడలో..
'కిషోర' కిరణమై..
'ప్రసన్న' వదనంతో..
'బంగారు' కుటుంబానికి
'యువరాణి'గా..
జన్మించిన 'నిహాన్సీ'కి పుట్టినరోజు

## శుభాకాంక్షలు!











